తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
ఆదివారం
19 ఏప్రిల్ 2026
పేజీలు : 8

# ప్రయాణమా? ప్రాణసంకటమా?

## మోత్కూర్ రోడ్డుపై ఆగ్రహం

- మట్టి రోడ్డు ముప్పు రాజన్న గూడెం
- మోత్కూర్ మార్గంలో ప్రయాణికుల యాతన
- పూర్తికాని రోడ్డు పనులు దుమ్ములోనే ప్రయాణం చేస్తున్న ప్రయాణికులు



**భువనగిరి ప్రతినిధి,ఏప్రిల్ 18 (జనంసాక్షి):** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ రాజన్నగూడెం వరకు ఉన్న ప్రధాన రహదారి ప్రస్తుతం దయనీయ స్థితిలో ఉంది. రహదారిపై మట్టి పోసి పనులను మధ్యలోనే వదిలేయడంతో దుమ్ము దూళి అధికంగా ఎగిసిపడుతూ ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తోంది.ప్రధాన రహదారి కావడంతో రోజూ వందలాది వాహనాలు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తున్నాయి. ముఖ్యంగా మోటార్ సైకిళ్లపై ప్రయాణించే వారు దుమ్ము కారణంగా ముందున్న దారి సరిగా కనిపించక ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి ఏర్పడుతోంది. అలాగే, పాదచారులు, విద్యార్థులు, వృద్ధులు ఈ దుమ్ముతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.దుమ్ము దూళి కారణంగా శ్వాసకోశ సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారి పనులు ప్రారంభించినప్పటికీ పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేయడం పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డును పట్టించుకునే నాధుడే లేడా?అంటూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల రాకపోకలకు అత్యంత కీలకమైన ఈ మార్గాన్ని వెంటనే సరిచేసి, పక్కా రహదారిగా అభివృద్ధి చేయాలని స్థానికులు, వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు. సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకుని రహదారి పనులను పూర్తి చేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలని కోరుతున్నారు.



## గౌరారం టోల్ గేట్ వద్ద అలైవ్ ప్రోగ్రాంలో భాగంగా ఉచిత హెల్మెట్ల పంపిణీ

### జీరో ఎన్ఫోర్స్మెంట్ డే సందర్భంగా హెల్మెట్ లేని వాహనదారులకు ఉచిత హెల్మెట్ పంపిణీ

**పెనుబల్లి ఏప్రిల్ 18 (జనంసాక్షి)**
పెనుబల్లి మండల పరిధిలోని గౌరారం టోల్ గేట్ వద్ద శనివారం వి ఎం బంజర్ ఎస్సై కె వెంకటేష్ ఆధ్వర్యంలోఅలైవ్ ప్రోగ్రాంలో భాగంగా జీరో ఎన్ఫోర్స్మెంట్ డే సందర్భంగా హెల్మెట్ లేని మోటర్ వెహికల్ ఆపి కౌన్సిలింగ్ తోపాటు ఉచిత హెల్మెట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్మెట్లు ధరించకుండా ద్విచక్ర వాహనాన్ని నడుపుతున్న 45 మంది వాహన దారులకు ఉచిత హెల్మెట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి రూరల్ సి ఐ ముత్తు లింగయ్య, స్టేషన్ సిబ్బందితోపాటు 60 మంది మోటార్ సైకిల్ రైడర్స్ పాల్గొన్నారు.

## నీటి హక్కుల సాధన కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధం

### ఇ.ఎల్.వి. భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరుగదిండ్ల భాస్కర్

### ప్రాజెక్టు పనుల్లో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ కరపత్రాల ఆవిష్కరణ



**చౌటుప్పల్ ఏప్రిల్ 19(జనంసాక్షి)**
నీటి హక్కుల సాధన కోసం ఎంతటి పోరాటానికైనా తాను సిద్ధమని ఇ.ఎల్.వి. భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరుగదిండ్ల భాస్కర్ తెలిపారు.మునుగోడు, దేవరకొండ నియోజక వర్గాల సాగు,తాగునీటి సమస్యలపై, శివన్నగూడెం ప్రాజెక్టు పనుల్లో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ శనివారం దానికి సంబందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాలకు 20 ఏళ్ల నిరీక్షణ చాలదా? తరతరాల ఫ్లోరైడ్ కన్నీళ్లకు ఇంకా ముగింపు లేదా అని ప్రశ్నించారు. శివన్నగూడెం రిజర్వాయర్ విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ఈ ప్రాంత భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానంగా ఏదుల జలాశయం వద్ద నీటి మట్టం పెంచడం వల్ల డిండి కాలువకు వచ్చే సహజ ప్రవాహం తగ్గుతుందని అవేదన వ్యక్తం చేశారు. ఏదుల వద్ద 436.40 మీటర్ల లెవల్ కొనసాగిస్తేనే రోజుకు 6 వేల క్యూసెక్కుల చొప్పున, 60 రోజుల్లో మనకు రావాల్సిన 30 టీఎంసీల నీరు అందుతుందన్నారు. ఒకవేళ నీటి లెవల్‌ను 440 మీటర్లకు పెంచితే, పంపింగ్ ద్వారా నీరంతా వట్టెం రిజర్వాయర్‌కు మళ్లుతుంది. దీనివల్ల డిండి కాలువకు రావాల్సిన ప్రవాహం 1500 క్యూసెక్కులకు పడిపోయే ప్రమాదం ఉందన్నారు.జీఓ ప్రకారం వట్టెంకు 1.5 టీఎంసీ, డిండికి 0.5 టీఎంసీలు పంపిణీ జరగాలని తెలిపారు. ముందుగా డిండికి రావాల్సిన 30 టీఎంసీలు వచ్చిన తర్వాతే మిగిలిన నీటిని వట్టెంకు పంపాలని ఆయన స్పష్టం చేశారు. శివన్నగూడెం ప్రాజెక్ట్ పూర్తయితేనే మునుగోడు, దేవరకొండ పరిధిలోని 20 మండలాలకు తాగునీరు, సుమారు 4 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని ఆయన పేర్కొన్నారు. దీనితో అనుసంధానమైన రాచకొండ లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేయడం ద్వారా నారాయణపురం, చౌటుప్పల్, ఆరుట్ల, మంచాల, ఇబ్రహీంపట్నం వంటి ప్రాంతాలతో పాటు రంగారెడ్డి జిల్లా కూడా సస్యశ్యామలం అవుతుందని తెలిపారు. ఇది రాజకీయాల కోసం చేస్తున్న పోరాటం కాదు.. మన బిడ్డల భవిష్యత్తు కోసం, ఫ్లోరైడ్ రక్కసి నుండి విముక్తి కోసం చేస్తున్న యుద్ధమని పేర్కొన్నారు.పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న చౌటుప్పల్, ఫార్మా సిటీ, ఫ్యూచర్ సిటీల అవసరాలకు కూడా ఈ ప్రాజెక్టులే కీలకమని ఆయన గుర్తుచేశారు. ఈ లక్ష్యం నెరవేరాలంటే ప్రతి ఒక్కరూ గళం విప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

### ఉద్యమకారుల ఫోరం మైనార్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఎస్ కె చాంద్

### సదస్సుకు తరలి వెళ్లిన ఉద్యమకారులు

వార్తా లోపలి పేజీలో



## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి

### ఎమ్మెల్యే మట్టా రాగమయి



**కల్లూరు ఏప్రియల్ 18 (జనంసాక్షి) :**
పేదల ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తెలిపారు. శనివారం కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని రైతు వేదికలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కళ్యాణ్ లక్ష్మి, సి ఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా కల్లూరు మండలానికి చెందిన 89మంది లబ్ధిదారులకు కళ్యాణి లక్ష్మి 89,10 ,324 లక్షల రూపాయలు విలువ గలచెక్కులను, 67 మంది లబ్ధిదారులకు వైద్య సేవల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన 20 ,54,500 లక్షల చెక్కులను ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద కుటుంబాల్లోని ఆడపిల్లల వివాహానికి ప్రభుత్వం అందిస్తున్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం, అదేవిధంగా పేద ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం వైద్య సేవలు నిమిత్తం

మిగతా 2లో

# అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**సూర్యాపేట(జనంసాక్షి):** రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారనితెలంగాణ రాష్ట్ర పర్యటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఆత్మకూర్(ఎస్) మండలం పీపా నాయక్ తండా సర్పంచ్, వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ పథకాలు ఆకర్షిస్తున్నాయని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. గ్రామాల అభివృద్ధి, రైతుల సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరుస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వెలుగు వెంకన్న, నాయకులు పోలగాని కృష్ణ, వల్దాస్ దేవేందర్, తండు శ్రీనివాస్, చిలుముల గోపాల్ రెడ్డి, దొంతిరెడ్డి సైదిరెడ్డి , సంద జానయ్య, కోలు లింగారెడ్డి, దండ అరవింద్, మర్ల కరుణాకర్ రెడ్డి, పాలారపు వెంకన్న, హరి నాయక్, కుషనపల్లి జానయ్య, లునావత్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి

## ఎమ్మెల్యే మట్టా రాగమయి

సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందిస్తున్న ఆర్థిక సాయం పేద కుటుంబాలకు వరం లాంటిదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని సామాజిక వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి, కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్, సంతాన వేణుగోపాలస్వామి ఆలయ చైర్మన్ ధారా రంగ, మున్సిపాలిటీవైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, తాసిల్దార్ బ్రహ్మేశ్వర రావు, స్థానిక ఎస్సై దుద్దుకూరి హరిత, కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చందర్రావు, పొట్రు అర్జున్ రావు, భాగం ప్రభాకర్, పట్టణ అధ్యక్షులు షేక్ ఉస్మాన్ ,సి డి సి చైర్మన్ కాష్టాల నరేంద్ర, జంగా పిచ్చి రెడ్డి, యాస శ్రీకాంత్, బొల్లం శంకర్ జోన బోయిన గోపాలరావు, దేవరపల్లి శ్రీను, కీసర మోహన్ రెడ్డి, జిల్లెల్ల భాస్కర్ రెడ్డి, భూక్య శివకుమార్ నాయక్, బానోతు లాల్ సింగ్, కల్లూరు మున్సిపల్ కౌన్సిలర్స్, ఉబ్బన రాంబాబు, భూక్య రాంబాయి, దాసరి సుధారాణి, బీరవెల్లి మాధవ్, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, లబ్ధిదారులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.



# యూనిటీ కళాశాలలో 'వేస్ట్ టు వెల్త్' హ్యాకతాన్

## వ్యర్థాలను సంపదగా మలిచే వినూత్న ఆవిష్కరణలు

**భువనగిరి, ఏప్రిల్ 18 (జనం సాక్షి):** భువనగిరి పట్టణ పరిధిలోని రాయగిరిలో గల యూనిటీ పీజీ కళాశాలలో తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఆధ్వర్యంలో "ఎకో బజార్ – వేస్ట్ టు వెల్త్ హ్యాకతాన్ 2026" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల చైర్మన్ ఏ. ప్రభాకర్ రెడ్డి హాజరై ప్రారంభించారు. వివిధ ఇంజనీరింగ్, ఫార్మసీ, ఎంబీఏ కళాశాలలకు చెందిన విద్యార్థులు పేపర్ క్రాఫ్ట్, హ్యాండ్ మేడ్ ఉత్పత్తులు, మట్టి విగ్రహాలు, సీడ్ బాల్స్ తయారీ, ఆర్గానిక్ ఆహార పదార్థాలు, రసాయన రహిత వస్తువుల ప్రదర్శన లతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, ఎకో క్లబ్ కార్యక్రమాలు విద్యార్థుల్లో పర్యావరణ చైతన్యం పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. పోటీల్లో బత్తుల జ్యోతి ప్రథమ బహుమతి, ఎం. భాగ్యమ్మ ద్వితీయ బహుమతి సాధించగా, కడారి నికిత, తాళ్లపల్లి సింధుకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు, ప్రిన్సిపల్స్, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మహిళాల ద్రోహి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్

**వలిగొండ, ఏప్రిల్ 18 (జనంసాక్షి)**

మహిళా బిల్లు వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని. మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ పార్టీ మహిళల పట్ల ద్వంద్వ విధానాలను అవలంబిస్తుందని, అందుకు నిదర్శనమే నిన్న జరిగిన బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసిన తీరు అర్థం అర్థమవుతుందని వారు ఎద్దేవా చేశారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో,జిల్లాలో,మండలంలో, గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే, ఎంపీలను అడ్డుకోవాలని మహిళలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి మందుల లక్ష్మి, జిల్లా నాయకులు రాచకొండ కృష్ణ, అశోక్ రెడ్డి, తానేష, రాస వెంకట్ నరసింహ, రామ నర్సు, నాగయ్య, ఆనంద్, పద్మా రెడ్డి, మండల మహిళా నాయకులు అండాలు, అనిత, మండల పదాధికారులు నాగరాజు, అమరేందర్, రంజిత్ రెడ్డి,లింగస్వామి, దయాకర్, వార్డ్ మెంబర్ అరుణ్, మండల నాయకులు మహేష్, మత్స్యగిరి, జంగయ్య, వెంకటేశం, రవి, శేఖర్, రాజేశ్వర చారి, లింగస్వామి, సురేష్ వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దొండపాడులో నాలుగు గంటలు విద్యుత్ అంతరాయం

**చింతలపాలెం(జనంసాక్షి)**

చింతలపాలెం మండలం,దొండపాడు సబ్ స్టేషన్ లో గల 11 కే.వి దొండపాడు ఫీడర్ లైన్ క్రింద తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలు నరికే కార్యక్రమం ఉన్నది. కనుక ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ సప్లై కి అంతరా యం కలుగును. కావున వినియోగదారులు అందరూ గమనించి విద్యుత్ డిపార్ట్మెంట్ వారికి సహకరించగలరని చింతలపాలెం మండల ఏఈ తెలిపారు.

# ప్రత్యేక శిక్షణ తరగతుల నిర్వహణ

**తుర్కపల్లి ,ఏప్రిల్ 18 (జనంసాక్షి)**



ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఫెయిల్ అయిన, ఇంప్రూవ్మెంట్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ప్రత్యేకంగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అంబటి శోభారాణి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మెరుగైన ఫలితాలు సాధించాలని కోరారు. సప్లమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం పెంచేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె తెలిపారు.

# పకడ్బందీగా ఇండ్ల గణన లెక్కలు నిర్వహించాలి

## తహసిల్దార్ ప్రదీప్



**రాజాపేట ఏప్రిల్ 18 (జనంసాక్షి):** ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పగడ్బందీగా ఇండ్ల గణన లెక్కలు నిర్వహించాలని తహసీల్దార్ వి. ప్రదీప్ సూచించారు. జనాభా లెక్కలు 2027 లో భాగంగా మొదటి దశ అయినటువంటి ఇండ్ల గణన కోసం ఎంపిక కాబడిన ఉపాధ్యాయుల మూడు రోజుల శిక్షణ కార్యక్రమంను రాజాపేట తహసీల్దార్ వి. ప్రదీప్ శనివారం ప్రారంభించి తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ చందా రమేష్, ఆర్ ఐ నర్సింహులు, ఏఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, రాజాపేట ప్రధాన ఉపాధ్యాయులు రాజు శిక్షణ ఇవ్వడానికి వచ్చిన ఫీల్డ్ ట్రైనర్స్ సత్తి రెడ్డి, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టిప్పర్ కార్మికులకు వేతనాలు పెంచాలి





**టేకులపల్లి, ఏప్రిల్ 18 (జనంసాక్షి):** కోయగూడెం ఓపెన్ కాస్ట్ నుండి వివిధ ప్రాంతాలకు బొగ్గు రవాణా చేస్తున్న టిప్పర్ కార్మికుల వేతనాలు పెంచాలనని ప్రగతిశీల తెలంగాణ మోటార్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ నరసింహ ట్రాన్స్పోర్ట్ యాజమాన్యం, టేకులపల్లి టిప్పర్ అసోసియేషన్ అధ్యక్షులకి డిమాండ్ నోటీసు శనివారం అందించారు. సంబంధించిన యాజమాన్యం సానుకూలంగా స్పందించిందని ప్రగతిశీల తెలంగాణ మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి రాశుద్దిన్ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు కే సారంగపాణి, ఐ ఎఫ్ టి యు టేకులపల్లి ఏరియా కార్యదర్శి డి ప్రసాద్, మోటార్ నాయకులు డి మోహన్ రావు, మోరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్



**రాజాపేట, ఏప్రిల్ 18 (జనంసాక్షి):** మండలంలోని జాల గ్రామంలోని జాల సెయింట్ జెకారియస్ పాఠశాలలో యు .కే జి,5వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్ శనివారం ఘనంగా నిర్వహించారు. సెయింట్ జెకారియస్ హై స్కూల్ కౌంట్ సంస్థ అధినేత బిషప్ జాన్ గొల్లపల్లి, డైరెక్టర్ తిమోతి జాన్ గొల్లపల్లి ల ఆధ్వర్యంలో జాల గ్రామంలోని సెయింట్ జెకారియస్ పాఠశాలలో పాఠశాల అకాడమిక్ కోఆర్డినేటర్ మన్నె వినయ్ కుమార్ అధ్యక్షతన యూకేజీ , 5 వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పట్టాలను అందించా రు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్ అవుతారమెత్తిన అధికార పార్టీ నాయకులు

**○నాసిరకంగా సీసీ పనులు ○ ఉపసర్పంచ్ వరికుప్పల యల్లయ్య**

**మునగాల, ఏప్రిల్ 18(జనంసాక్షి):**



ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా సీసీ రోడ్డు పనులు చేపడుతున్నారని మునగాల మండలం సీతానగరం గ్రామ ఉపసర్పంచ్ వరికుప్పల యల్లయ్య శనివారం పత్రిక ప్రకటన ఆధారంగా ఆరోపించారు. నిబంధన ప్రకారం 60% రోబో శ్యాండ్, 40 శాతం శ్యాండ్ ఉపయోగించాలి కానీ.. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నాసిరకంగా సిసి రోడ్ నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. అధికార పార్టీ నాయకులే కాంట్రాక్టర్ అవుతారమెత్తి ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పనులు చేపడుతున్నారని ఆరోపించారు. గ్రామపంచాయతీ కార్యదర్శికి, పంచాయతీరాజ్ ఏఈ లకు ఫిర్యాదు చేసినా కాసులకు కక్కుర్తిపడి పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు. నాసిరకంగా రోడ్ల నిర్మాణ పనులు చేపడితే పగుళ్లు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అధికారులకు ఫిర్యాదు చేసినా అటువైపు కన్నెత్తి చూడడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికార పార్టీ అండదండలతో నాసిరకంగా పనులు చేస్తున్న వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే అత్యుత్తమ బోధన

## పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్




**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 18 (జనంసాక్షి):**
కొండమల్లేపల్లి మండల పరిధిలోని పెండ్లిపాకల ప్రాథమిక పాఠశాలలో శనివారం ప్రధానోపాధ్యాయులు సతీష్, సర్పంచ్ బోయిన శేఖర్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బడిబాట కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో అత్యుత్తమ బోధన అందిస్తున్నామని విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు ప్రభుత్వ పాఠశాలలో అన్ని మౌలిక వసతులతో పాటు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్కులు, యూనిఫామ్స్, బ్యాగులు ఉచితంగా అందిస్తున్నామని వాటితోపాటు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే ఉత్తమ బోధనతోపాటు ప్రభుత్వ సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. ప్రైవేట్ పాఠశాల మోజులో పడి అప్పుల పాలు కావద్దని విద్యార్థుల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. గతంలో కంటే ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయన్నారు. గ్రామీణ మధ్యతరగతి కుటుంబాల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం సర్పంచ్ శేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న వారు దేశవ్యాప్తంగా ఉన్నత స్థానంలో ఉన్నారన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలలను ఉన్నతంగా తీర్చిదిద్దామన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు మించిన విద్య ఎక్కడ లేదన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పకుండా ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని కోరారు. వారివెంట ఉపాధ్యాయురాలు మానస, ప్రజా ప్రతినిధులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

### ఆరోగ్యశ్రీతో అతి క్లిష్ట శస్త్రచికిత్సలు

# విజయవంతంగా పూర్తి

## హెల్తీ ఫై హాస్పిటల్‌లో అందుబాటులో ఆరోగ్యశ్రీ సేవలు



**సూర్యాపేట (జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డలో గల హెల్తీ ఫై ఆసుపత్రిలో రామారం గ్రామానికి చెందిన చిలక మానస, తుమ్మగూడెం గ్రామానికి చెందిన ఆవుదొడ్డి మహేష్ కు ఆ ఆసుపత్రి వైద్యులు తమ నైపుణ్యాన్ని మరోసారి నిరూపించారు.ఒకే రోజు రెండు క్లిష్టమైన ఆపరేషన్లను విజయవంతంగా పూర్తి చేసి ఇద్దరు రోగులకు కొత్త జీవితం అందించారు. ఈ ఆపరేషన్ లో ఎముకలు, నరాలు, రక్తనాళాలు, సమర్థంగా కలిపి చేతిని తిరిగి సాధారణ స్థితికి తీసుకురావడంలో వైద్యులు విజయవంతమయ్యారు.ఈ శస్త్ర చికిత్సలో ప్రత్యేక నైపుణ్యం అవసరమైందని వైద్యులు తెలిపారు.ప్రస్తుతం బాధితులు వైద్యుల పర్యవేక్షణలో కోరుకుంటు న్నారని, వారి ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా హెల్తి ఫై హాస్పటల్ చైర్మన్ మతకాల చలపతిరావు మాట్లాడుతూ ఇలాంటి క్లిష్ట ఆపరేషన్లు సాధారణంగా చాలా ఖర్చుతో కూడుకున్నవని, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేద రోగులకు ఎటువంటి ఆర్థిక భారం లేకుండా చికిత్స అందించడం సాధ్యమవుతుందని అన్నారు. సమయానికి ఆసుపత్రికి చేరుకోవడం వల్ల ఈ ఆపరేషన్ విజయవంతమైందని తెలిపారు.ప్రస్తుతం బాధితులు కోలుకుంటు న్నాదని, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా చికిత్స అందడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ,వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.



# హైస్కూల్ సమస్యలను పరిష్కరిస్తాం

## చైర్మన్ డా..కోడి శ్రీనివాసులు

**చండూర్, ఏప్రిల్18 (జనంసాక్షి)**
చండూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని చండూర్ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, కమిషనర్ ఎల్. మల్లేశ్, ప్రకటించారు.విద్యార్థులకు మరుగుదొడ్లు పూర్తిస్థాయిలో నిర్మించాలని, వరద నీరు, నిలవకుండా పారుదల వ్యవస్థ పనులు చేపట్టాలని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. కోటేశ్వర్ రెడ్డి,విజ్ఞాపన మేరకు వారు ప్రతిస్పందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ని, వైస్ చైర్మన్ ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిలర్లు తేలుకుంట్ల రాజకుమారి, కల్మికొండ పారిజాత, కటకం రమేష్, కొన్రెడ్డి మధు, బుషిపాక వాసు, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# అంగన్వాడీలో పోషణ పక్షం



**చండూరు ,ఏప్రిల్ 18 (జనంసాక్షి)**
చండూరు మున్సిపాలిటీ పరిధిలోని అంగన్వాడీలో పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ వెంకటమ్మ, మాట్లాడుతూ పోషణ పక్షం సందర్భంగా పోషక విలువలు వలన ఆహార పదార్థాలను ఏ విధంగా తీసుకోవాలి తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు గల పదార్థాలను గురించి అదేవిధంగా ఒక గర్భిణీ గర్భాదారణ నుంచి రెండు సంవత్సరాల పిల్లల వరకు జరిగే అభివృద్ధి గురించి వారిలో జరిగే ప్రేరణ గురించి అభివృద్ధి మైలురాళ్ల గురించి వివరించడం జరిగినది. అదేవిధంగా కమిషనర్, చైర్మన్, వారి యొక్క ప్రసంగాన్ని అందించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ - ఏసిడిపిఓ వెంకటమ్మ, సూపర్వైజర్ -యాదమ్మ, మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు ,వైస్ చైర్మన్ -భూతరాజుదశరథ, మునిసిపల్ మిషనర్-మల్లేశం కౌన్సిలర్లు- ,కో ఆప్షన్ సభ్యులు, అంగన్వాడి టీచర్లు-సునీత ,కేదారి, జగదీశ్వరి ,సత్తెమ్మ ,కళమ్మ, విజయనిర్మల, సునీత, ఆయా-సంధ్య, , ఆశా వర్కర్లు-జ్యోతి ,సంతోష,తరుణి, వేదవతి,రాధా, దుర్గ, విబికే అదేవిధంగా అంగన్వాడికి వచ్చే పిల్లల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్యాలయంలో రెండవ సాధారణ కౌన్సిల్ సమావేశం

## - వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు

**హుజూర్ నగర్, (జనంసాక్షి):**
పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో రెండవ సాధారణ కౌన్సిల్ సమావేశం మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంను దృష్టిలో ఉంచుకొని త్రాగు నీటి సమస్యలు తల్లెతకుండా ఉండేంధుకు త్రాగు నీటికి ఉన్న సమస్యలు తెలుసుకొని మిషన్ భగీరథ నీటి సరఫరా, పురపాలక సంఘ పరిధిలో ఉన్న 28 వార్డులలో ఉన్న వీధిదీపముల గురించి చర్చించారు. రాబోయే వానా కాలం ను దృష్టిలో ఉంచుకొని భారీ వర్షాలు కురిసినప్పుడు పట్టణ పరిధిలో ఎటువంటి ఇబ్బందులు కలగుండ ఉండేంధుకు వర్షపు నీరు ప్రవహించుటకు వీలుగా నీరు ప్రవహించు మార్గములకు పూడికలు తీసి వేయు దిశ నిర్ధేశ మార్గముల గురించి, పురపాలక సంఘ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమముల కొరకు కౌన్సిల్ ముందు ప్రవేశ పెట్టి తీర్మానించి ఆమోదించుట జరిగింది. ఈ సమావేశములో మున్సిపల్ వైస్ ఛైర్మన్ తన్నీరు మల్లిఖార్జున రావు, కమిషనర్ బి. శ్రీనివాస్, అన్నీ వార్డుల కౌన్సిల్ సభ్యులు, కార్యాలయవిభాగముల అధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు.

### జనగణన సర్వే బృందానికి శిక్షణా కార్యక్రమం ప్రారంభం

**మునగాల, ఏప్రిల్ 18(జనంసాక్షి):**
2026, 2027 సంవత్సరంలో రెండు దశల్లో దేశవ్యాప్తంగా నిర్వహించనున్న జనగణన సర్వే సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలనందు మండల వ్యాప్తంగా జనగణన సర్వే నిర్వహించనున్న సర్వే బృందానికి ఆరు రోజులు రోజుల పాటు నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమాన్ని స్థానిక తహసీల్దార్ సరిత ప్రారంభించారు. దీనిలో భాగంగా మొదటి విడత శిక్షణ శిబిరానికి శనివారం 45 మంది హాజరు కాగా, రెండవ విడత శిక్షణ శిబిరం బుధవారం నుండి ప్రారంభం కానున్నదని, రెండవ విడత శిక్షణా శిబిరానికి 44 మంది హాజరుకానున్నారని తహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు, ఆర్ఐ రామారావు, శిక్షణ అధికారులు(ట్రైనర్స్) ఎన్ కోటేశ్వరరావు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# పుల్లెంల గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం



**చండూరు, ఏప్రిల్ 18 (జనంసాక్షి)**
చండూర్ మండలం పుల్లెంల గ్రామ ప్రజలకు సురక్షిత త్రాగునీరు అందించాలని తాను పుట్టిన గ్రామానికి సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు వచ్చిన దాత (అడ్వకేట్) వడ్డగాని రవికుమార్ తన సొంత నిధులతో నూతన గ్రామ పంచాయతీ భవనం దగ్గర వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి శనివారం రోజు ప్రారంభించారు. సురక్షిత త్రాగునీటిని అందించారని గ్రామస్థులు దాత రవికుమార్ ని సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో దాత కుమారులు హేమ్ చందర్ ,దుర్గ ప్రసాద్ ,సర్పంచ్ ముక్కముల వెంకన్న,ఉప సర్పంచ్ చెడుబుద్ధి ఉషయ్య, మాజీ ఎంపీటీసీలు సీత యాదయ్య,వడ్డగాని రాఘవేందర్ గ్రామ పెద్దలు మందడి శంకర్ రెడ్డి,గోపిడి వెంకట్ రెడ్డి,వడ్డగాని చంద్రశేఖర్ గౌడ్ ,లగ్గోని దశరథ,భూతరాజు బాలరాజు,పాలకూరి రాములు,ఇరిగి బుచ్చయ్య,ముక్కముల నర్సింహ్మా,కొల్లోజు మాధనచారి,నడికూడ వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

# మూడు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

**బూర్గంపహాడ్ ఏప్రిల్ 18 (జనంసాక్షి)**
భద్రాది కొత్తగూడెం జిల్లా - అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను బూర్గంపహాడ్ పోలీసులు శనివారం పట్టుకున్నారు. దీనికి సంబంధించి ఎస్సై మేడా ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం...మండల పరిధిలోని ఉప్పుసాక లో కిన్నెరసాని వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని పోలీసుస్టేషన్ కు తరలించి అనంతరం తహశీల్దార్ కార్యాలయానికి అప్పగించారు.

# రోజు కూలి ఎంతో తెలియక అయోమయంలో ఉపాధి హామీ కార్మికులు

- మోడీ పాలనలో ఉపాధి హామీ చట్టానికి రక్షణ లేదు
- చట్ట రక్షణ కోసం, సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడుదాం
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా



**యాదాద్రి జిల్లా ,తుర్కపల్లి, ఏప్రిల్ 18 (జనంసాక్షి):**
జాతీయ గ్రామీణ ఉపాధి హామీలు ఐదు వారాలు పనిచేసిన రోజుకు ఎంత కూలీ వస్తుందో తెలియని అయోమయంలో ఉపాధి హామీ కార్మికులు ఉన్నారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ ఆవేదన వెలిబుచ్చారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టిన నుండి ఉపాధి హామీ చట్టానికి రక్షణ లేకుండా పోయిందని అన్నారు. మోడీ తీసుకొచ్చిన జిరాంజీ చట్టాన్ని రద్దుచేసి పాత ఉపాధిహామీ చట్ట రక్షణ కోసం, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడుదామని వారు పిలుపునిచ్చారు.

శనివారం తుర్కపల్లి మండలం కేంద్రం ముల్కలపల్లి గ్రామంలోని ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించి వారి సమస్యలను తెలుసుకున్న అనంతరం నర్సింహ మాట్లాడుతూ 2005లో చట్టం వచ్చినప్పుడు కార్మికుల రక్షణ కోసం అనేక హక్కులను మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో కల్పించారని తెలిపారు. కాని మోడీ ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన విబి- జి రామ్ జి చట్టంలో కార్మికులకు సంబంధించిన హక్కులు మొత్తం కూడా తీసి వేసారని తెలిపారు. ఆనాడు ఉపాధి హామీ కార్మికులకు పనిముట్లు ఇచ్చి, తాగడానికి నీళ్లు, నీడ కోసం టెంట్, మెడికల్ కిట్టు, ఎంత కూలీ వస్తుందో తెలియజేయడానికి పె స్లిప్పులు, వారం వారం డబ్బులు చెల్లింపు, వేసవిలో అదనంగా డబ్బుల చెల్లింపు చేసేవారని కానీ మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత వాటన్నింటినీ రద్దు చేశారని విమర్శించారు. దీనితో ఉపాధి హామీ కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటూ ప్రాణాలను కూడా కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం పాత గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించి పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించి, 200 రోజుల పని దినాలకు పెంచి, రోజూ కూలీ 800 వందలకు పెంచాలని నర్సింహ డిమాండ్ చేశారు. ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో నూటికి 95 శాతం మహిళలు పాల్గొంటున్నారని తెలిపారు. ఉపాధి హామీ పథకం వచ్చిన తర్వాతనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో అనేక మార్పులు వచ్చాయని కరోనా కష్టకాలంలో కూడా ఉపాధి హామీ ఉపాధిని చూపి ప్రజలను రక్షించిందని తెలిపారు. ఇలాంటి రక్షణ కవచంగా ఉన్న ఉపాధి హామీని కొత్త కొత్త జీవోల పేరుతో మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేయాలని కుట్ర చేస్తుందని విమర్శించారు. ఈ కుట్రలను గ్రామీణ మహిళలు సంఘటితంగా ఐక్యంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్, సిఐటియు మండల కన్వీనర్ తూటి వెంకటేశం, రైతు సంఘం జిల్లా నాయకులు కొక్కొండ లింగయ్య, సిఐటియు జిల్లా నాయకులు గడ్డమీది నరసింహ ,వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు సిలివేరు పెంటయ్య, గుండెబోయిన వెంకటేశం, ఫీల్డ్ అసిస్టెంట్ ఎఫ్ ఏ సుజాత మేటు ,కోట బిక్షపతి ,ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# హిందుస్థాన్ పరిశ్రమలో తరుణ్ రెడ్డి ఘన విజయం



**బీబీనగర్ (జనం సాక్షి):**
ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పేరుగాంచిన యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం చిన్నరావుల పల్లి గ్రామ పరిధిలో గల హిందుస్థాన్ సానిటరీ పరిశ్రమలోని శనివారం జరిగిన గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో బిఎంఎస్ యూనియన్ అభ్యర్థి అంబటి తరుణ్ రెడ్డి బిఆర్టియు అభ్యర్థి గాదె నరేందర్ రెడ్డి పై 62 ఓట్ల మెజార్టీతో గెలుపొంది ఘన విజయం సాధించారు. పరిశ్రమలోని మొత్తం 565 మంది కార్మికులు ఓటు హక్కు కలిగి ఉండగా ఇందులో తరుణ్ రెడ్డికి 312 ఓట్లు రాగా నరేందర్ రెడ్డి కి 250 ఓట్లు వచ్చాయి. మూడు ఓట్లు చెల్లనివి గా గుర్తించారు. మొదటి నుంచి బిఎంఎస్ అభ్యర్థి తరుణ్ రెడ్డి గెలుపు ఖాయమని ప్రచారం సాగుతుండగా, కార్మికులు ఈ ఎన్నికల్లో కొత్త లీడర్ ను ఎన్నుకోవాలన్న అభిప్రాయాన్ని ఓట్ల రూపంలో కనబరచారు. తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతాడన్న నమ్మకంతో తరుణ్ రెడ్డి ని గెలిపించుకున్నామని కార్మికులు చెప్పుకొచ్చారు. బిజెపి అనుబంధ యూనియన్ అయిన బిఎంఎస్ అభ్యర్థి పరిశ్రమలో గెలుపొందడంతో పార్టీ కార్యకర్తల్లో జోష్ నెలకొంది. మొదటి ఎన్నికలోనే విజయం సాధించిన తరుణ్ రెడ్డికి పార్టీ నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

# సమస్యల పరిష్కారానికి కృషి



**హుజూర్ నగర్, (జనంసాక్షి):**
పట్టణంలోని గోవిందాపురంలో ప్రధాన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు 8వ వార్డ్ కౌన్సిలర్ కోల ఉదయభాను తెలిపారు. శనివారం హుజూర్ నగర్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సరైన వేదిక మున్సిపల్ కౌన్సిల్ సమావేశం అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర నీటిపారుల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో హుజూర్ నగర్ ప్రాంతాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరు కలిసికట్టుగా ఉండాలన్నారు. ముఖ్యంగా పట్టణంలోని గోవిందాపురంలో 8వ వార్డులోని ప్రధాన సమస్యల పరిష్కారానికి సహాయ సహకారాలు అందించాలని మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జునరావు, కమిషనర్ శ్రీనివాసరావు ని కోరారు. ఎనిమిదో వార్డులో ప్రధానంగా గోవిందాపురం స్మశాన వాటిక బ్రిడ్జి నిర్మాణ పనులు, సిసి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. వాటితో పాటు నిర్మాణంలో ఉన్న ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసేందుకు సహకరించాలన్నారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అదనపు తరగతి గదులు నిర్మాణానికి ప్రస్తుతం మంజూరైన నిధులతో పాటు అదనంగా 20 లక్షల రూపాయల నిధులు కేటాయించాలన్నారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఎంతోమంది పేద విద్యార్థులు చదువుకుంటున్నారని వారికి మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయాలన్నారు. విద్యారంగ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. గోవిందాపురం స్మశాన వాటిక వైకుంఠధామానికి నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయాలన్నారు. వైకుంఠధామంలో చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు కేటాయించాలన్నారు. గోవిందాపురంలోని ఇంటింటికి మిషన్ భగీరథ నీరు అందించేందుకు చొరవ తీసుకోవాలన్నారు. వేసవిలో నీటి ఎద్దడి రాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. పైపులైన్లు లీకేజీ ఉన్నందున వాటిని వెంటనే మరమ్మత్తులు చేయాలని కోరారు.




# హాలియా మున్సిపాలిటీలో కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక

**హాలియా జనం సాక్షి. ఏప్రిల్ 19**
హాలియా మున్సిపాలిటీలో శనివారం నాడు కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక ప్రక్రియ. ఉత్సవ భరిత వాతావరణం లో ముగిసింది. మున్సిపల్ కార్యాలయం ప్రానీగాణంలో నిర్వహించిన ఈ ఎన్నికల్లో మున్సిపల్ శాఖ పై అవగాహన ఉన్న. వ్యక్తుల తో పాటు మరియు మైనార్టీలకు వర్గాల నుంచి ఎన్నుకున్నారు. ఆలియా మున్సిపల్ కమిషనర్ ఏ శ్రీనివాస్ రెడ్డి ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో. మున్సిపల్ నిబంధనల ప్రకారం.వేర్వేరు విభాగాల నుంచి నలుగురు కోఆప్షన్ సభ్యులు ఎన్నికయ్యారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన మహిళా కోటలో. మున్సిపాలిటీలో అనుభవజ్ఞుల కోటలో విశేషా అనుభవం ఉన్న చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా అందరినీ ఆప్యాయంగా పలకరించే కొమ్ము న బోయిన జయమ్మ ఎన్నుకోవడం పలువురు హర్షం వ్యక్తం చేశారు.. వర్కాల శేఖర్ రెడ్డి మైనార్టీ ప్రతినిధుల కోటాలో శ్రీ రషీద్ మహమ్మద్. శ్రీమతి చెన్ను రాజేశ్వరిల ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నిక ప్రక్రియ అంతా మున్సిపల్ అధికారుల పర్యవేక్షణలో అత్యంత పారదర్శకంగా ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించబడినది. ఎన్నికైన సభ్యుల పేర్లను అధికారులు అధికారంగా. ప్రకటించగానే సభలో హర్షద్వానా లు మి న్నని టా య. కొత్తగా ఎన్నికైన కో ఆప్షన్ సభ్యులు కు చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లు ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ అభివృద్ధిలో నూతన సభ్యులు తమ అనుభవాన్ని జోడించి కౌన్సిల్ కు అండగా నిలవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చింతల చంద్ర రెడ్డి వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్ కౌన్సిలర్లు ప్రసాద్ నాయక్. బొంగరాల యేసు రాజు శ్రీమతి అన్నపూర్ణ చెరుపల్లి ముత్యాలు. పిల్లి చంద్రకళ ఆంజనేయులు. చిట్టిపో లు శ్రీదేవి కరుణాసాగర్. శ్రీమతి గౌహ ర్ జబీ న్. ఎడవెల్లి మేరీ మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# చింతలపాలెం గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సర్పంచ్

**చింతలపాలెం(జనంసాక్షి)**
చింతలపాలెం మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ కందుల రామకోటిరెడ్డి ఇచ్చిన హామీ మేరకు వీధుల్లో నూతన కరెంటు స్తంభాల ఏర్పాట్లు చేపట్టారు.గ్రామంలో ని పలు ప్రాంతాల్లో ఈ పనులు కొనసా గుతున్నాయి.కస్తూర్బా పాఠశాలలో గదులలో దోమల నివారణ కోసం శానిటైజేషన్ కార్యక్రమం నిర్వహించారు .విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచు కుని ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలను సందర్శిం చిన సర్పంచ్,విద్యార్థుల భోజన వసతి మరియు తాగునీటి సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు.అవసరమైన చోట తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను సూచించారు .ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ జంగాల అనంతమ్మ,పుల్లయ్య, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు షేక్ మైబెల్లి,ఆరోగ్య డిపార్ట్మెంట్ సిబ్బంది, కస్తూర్బా పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# జనన గణనను పారదర్శకంగా నిర్వహించాలి



**యాదాద్రి జిల్లా,తుర్కపల్లి, ఏప్రిల్ 18 (జనంసాక్షి)**
జనన గణన ను పారదర్శకంగా నిర్వహించాలని తహసిల్దార్ రవికుమార్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జననగణన కు సంబంధించి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని శిక్షణ పూర్తి చేసుకున్న ఉపాధ్యాయులు పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ మంజూష రాణి, ట్రైనర్స్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థినికి ఆర్థిక సహాయం

## మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్



**హుజూర్ నగర్, (జనంసాక్షి):** పట్టణంలోని తిలక్ నగర్ 15వ వార్డుకు చెందిన పేద విద్యార్థిని నిమిషకవి కీర్తన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షల్లో ప్రభుత్వ మహాత్మా జ్యోతిరావు పూలే జూనియర్ కళాశాలలో చదివి రాష్ట్రస్థాయిలో 440/436 మార్కులు సాధించి ప్రతిభను కనబరిచిన సందర్భంగా శనివారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు అభినందించారు. తల్లిదండ్రులు లేని నిరుపేద విద్యార్థినీ కీర్తనకి చదువు కోసం 5000 రూపాయలను మున్సిపల్ చైర్మన్ దొంత గాని శ్రీనివాస్ గౌడ్ ఆర్థిక సహాయం అందజేశారు. 14 వ వార్డు కౌన్సిలర్ కౌన్సిలర్ దగ్గుపాటి కవిత బాబురావు, 15 వార్డు కౌన్సిలర్ నల్లగొండ సుజాత చంటి ఆధ్వర్యంలో కీర్తనను అభినందించారు. ఈ సందర్భంగా ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షల్లో బైపిసి లో 440 మార్కులకు గాను 436 మార్కులు సాధించి నందుకు ఎంతో గర్వకారణం అని అన్నారు. పేద విద్యార్థులను ప్రోత్సహించడంలో మున్సిపల్ కౌన్సిలర్లు ముందు ఉన్నారన్నారు. ఇంటర్ రెండవ సంవత్సరంలో కూడా కీర్తన మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు ప్రమాదంలో చనిపోయిన వారి ఆశయాలకు అనుగుణంగా చదువుతూ డాక్టర్ గా చదివి పేదలకు సహాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్, ఫ్లోర్ లీడర్ సంపత్ రెడ్డి, జక్కుల మల్లయ్య, బెల్లంకొండ శీను, బొల్లెద్దు ధనమ్మ, సులువ నాగలక్ష్మి, దొంతి రెడ్డి పద్మ, బెల్లంకొండ సంధ్య, చిన్న పంగు సావిత్రి, చిట్టి పోతుల భద్రమ్మ, కోల ఉదయభాను, అమరారపు ప్రవీణ్, వల్లభ దాస్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### సమగ్ర కుటుంబ సర్వే హానరోరియం చెల్లించకపోవడం శోచనీయం

### వెంటనే చెల్లించాలని ఉపాధ్యాయ సంఘాల డిమాండ్



**టేకులపల్లి, ఏప్రిల్ 18 (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం 2024 నవంబర్ లో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే విధులలో పాల్గొన్న ఎన్యుమరేటర్స్ కు నేటి వరకు హానరోరియం చెల్లించకపోవడం విచారకర మని,వెంటనే చెల్లించాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్, పిఆర్టియు టీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ మోతిలాల్ నాయక్, టీజీటీటీఎఫ్ మండల అధ్యక్షులు బాదావత్ పూల్ సింగ్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముత్యాలంపాడు ఎక్స్ రోడ్ లోని రైతు వేదికలో ఉపాధ్యాయులకు జరుగుతున్న 2027 సెన్సస్ విధుల శిక్షణా తరగతులలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో వారు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఉపాధ్యాయులతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేయించుకొని వారికి ఒక్కొక్కరికి పదివేల రూపాయల చొప్పున చెల్లించవలసిన హానరోరియం ఒకటిన్నర సంవత్సరాలు అయినప్ప టికీ చెల్లించకపోవడం బాధాకరమని,వెంటనే చెల్లించాలని,రాష్ట్రం మొత్తం మీద సుమారు 50 కోట్ల రూపాయలు మాత్రమే అవుతున్నప్పటికీ వాటిని సర్దుబాటు చేయాలనే ఆలోచన ప్రభుత్వం చేయడం లేదని,ఇది ప్రభుత్వానికి పెద్ద భారం కాదని,ఉపాధ్యాయ సంఘాలు అనేకసార్లు ప్రాతినిధ్యాలు చేసినప్పటికీ చెల్లిస్తామని చెబుతూ చెల్లించకుండా ఉండడం సరైనది కాదని అన్నారు. వెంటనే చెల్లించకపోతే ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏ.వెంకట్ రామ్,యం.మోహన్ రావు, డి.వీరన్న,కే.భిక్షమయ్య, జి.రాంబాబు, బి.సునీత, శ్రీలక్ష్మి, సుభద్ర, రాధ, అంజలి, రామకోటేశ్వరి, సరస్వతి, అబ్బయ్య, సులోచన,వాలమ్మ, వెంకటేశ్వర్లు, యం.బాలు, మూన, రాంబాబు, శంకర్,బాలాజీ,బి.బాలు పాల్గొన్నారు.

### మహిళల రిజర్వేషన్‌కు వ్యతిరేకంగా ఓటేసిన పార్టీలకు ఓటుతోనే బుద్ధి చెప్పాలి

### - చీకూరి లీలావతి



**హుజూర్ నగర్, (జనంసాక్షి):** మహిళల రిజర్వేషన్‌కు వ్యతిరేకంగా ఓటేసిన పార్టీలకు ఓటుతోనే బుద్ధి చెప్పాలని మహిళా హక్కులపై పోరాటం చేస్తున్న స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలు చీకూరి లీలావతి అన్నారు. శనివారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల రిజర్వేషన్ అంశంపై కీలక వ్యాఖ్యలు చేశారు. పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లుకు వ్యతిరేకంగా ఓటేసిన పార్టీలకు మహిళలు తమ ఓటు హక్కుతోనే తగిన బుద్ధి చెప్పాలని ఆమె పిలుపు నిచ్చారు. మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంటులో వీగిపోయిన సందర్భంలో విపక్ష పార్టీల నాయకులు చప్పట్లు కొడుతూ ఆనందం వ్యక్తం చేయడం వారి అసలు వైఖరిని బయటపెట్టిందని విమర్శించారు. మహిళలకు దేశంలో సగభాగం స్థానం ఉందని చెప్పే నాయకులు కనీసం 33 శాతం రిజర్వేషన్ ఇవ్వడానికే తీవ్రంగా వ్యతిరేకించడం విచారకరమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మహిళలందరూ ఒక్కటిగా నిలబడి, తమ ఓటు ద్వారానే తగిన సమాధానం ఇవ్వాలని ఆమె సూచించారు. మహిళా హక్కులను నిర్లక్ష్యం చేసిన పార్టీలపై నిరసనగా "బ్లాక్ డే"గా పాటించాలని కూడా పిలుపునిచ్చారు.

## స్కోప్ సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన కోసం అవగాహన కార్యక్రమం




**చౌటుప్పల్ ఏప్రిల్ 18(జనంసాక్షి)** అక్షయ తృతీయ పర్వదినాన్ని పురస్కరించుకుని ఆరెగూడెం గ్రామంలో స్కోప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు, యువత, విద్యార్థులు పాల్గొన్నారు.సదస్సులో సంస్థ ప్రతినిధులు జిల్లా కోఆర్డినేటర్ సోమనర్సయ్య మాటాడుతూ బాల్య వివాహాలు చట్ట విరుద్ధమని, ఇది బాలికల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తుపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని వివరించారు. 18 సంవత్సరాల లోపు అమ్మాయిలకు, 21 సంవత్సరాల లోపు అబ్బాయిలకు వివాహం జరపడం నేరమని తెలియజేశారు.అక్షయ తృతీయ రోజున బాల్య వివాహాలు ఎక్కువగా జరిగే అవకాశాలు ఉన్నందున, గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండి అలాంటి సంఘటనలను నివారించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలపై ఫిర్యాదు చేయడానికి హెల్ప్‌లైన్ నంబర్లు కూడా 1098,100/112, తెలియజేశారు. కార్యక్రమం ముగింపులో గ్రామ ప్రజలు బాల్య వివాహాలను పూర్తిగా నిరోధించేందుకు సంకల్పం వ్యక్తం చేశారు.అనంతరం స్కోప్ స్వచ్ఛంద సంస్థ చౌటుప్పల్ మండల కోఆర్డినేటర్ బి నరసింహా రాజు మరియు గ్రామ సర్పంచ్ చేతుల మీదుగా ప్రైమరీ స్కూల్ 200 మంది విద్యార్థులకు పెన్సిల్స్ మరియు ఎరైజర్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏ ధనలక్ష్మి వెంకటరెడ్డి ఉప సర్పంచ్ ఎన్ సత్యనారాయణ మరియు పాలకవర్గ సభ్యులు, గ్రామ కార్యదర్శి రాజేందర్ రెడ్డి, హై స్కూల్ హెడ్మాస్టర్ కే వేణుగోపాల్, ప్రైమరీ హెడ్మాస్టర్ సిహెచ్ కవిత మేడం,టీచర్స్ అంగన్వాడి టీచర్స్, ఆశా వర్కర్ మరియు గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

### జనం సాక్షి వార్తకు స్పందన

## ఒరిగిన విద్యుత్ స్తంభానికి మరమ్మతులు



**మాడుగులపల్లి, ఏప్రిల్ 18 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభంపై జనం సాక్షి పత్రికలో ప్రచురితమైన కథనానికి విద్యుత్ శాఖ అధికారులు ఎట్టకేలకు స్పందించారు సబ్ స్టేషన్ కు కేవలం100 మీటర్ల దూరంలో, జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న విద్యుత్ స్తంభం ఒక వైపునకు ఒరిగిపోయి ప్రమాదకరంగా మారిన వైనాన్ని పత్రికా ముఖంగా అధికారుల దృష్టికి తీసుకురావడంతో, అధికారులు శనివారం యుద్ధప్రాతిపదికన స్పందించి ఆ స్తంభాన్ని సరిచేశారు అధికారుల నిర్లక్ష్యంపై జనం సాక్షి గళం స్తంభం ప్రమాదకరంగా ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదని, ప్రజా రక్షణ కంటే ఇతర ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తున్నారన్న ప్రజల ఆరోపణలను జనం సాక్షి కథనం ద్వారా ఎండగట్టింది హైవే పక్కన ఉండటంతో ఏదైనా ప్రమాదం జరిగితే ప్రాణనష్టం తప్పదని హెచ్చరిస్తూ ప్రచురించిన వార్త అధికారుల్లో చలనం తెచ్చింది ఉన్నతాధికారుల ఆదేశాలతో క్షేత్రస్థాయి సిబ్బంది సదరు ప్రాంతానికి చేరుకుని ఒరిగిన స్తంభాన్ని పటిష్టంగా పునరుద్ధరించారు హర్షం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు ప్రస్తుతం ఆ స్తంభాన్ని సరిచేయడంతో అటుగా వెళ్లే వాహనదారులు, స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, అధికారులలో చలనం కలిగించిన జనం సాక్షి పత్రికకు స్థానిక విలేకరికి మండల ప్రజలు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# మే డేను జయప్రదం చేయండి

## సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు



**నేరేడుచర్ల (జనంసాక్షి) :** మే డేను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. అరిబండి లక్ష్మీనారాయణ భవన్లో శనివారం కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రద్దుచేసి నాలుగు లేబర్ కోడులుగా మార్చడం వలన కార్మికులకు తీవ్ర నష్టం జరిగిందని దీని వలన కార్మికులు యజమాన్యాన్ని ప్రశ్నించే అవకాశం లేకుండా పోయిందని సంఘం పెట్టుకునే అవకాశం లేకుండా పోయిందని కార్మికుల బానిస బ్రతుకులు బతికే అవకాశం వచ్చిందని కార్పొరేట్లకు వ ఊడిగం చేసే నాలుగు లేబర్ కోడలను రద్దు చేయాలని కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కార్మికులకు పని భారం తగ్గించాలని, గ్రామపంచాయతీ కార్మికులకు బేసర యొక్క తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ఒక్క పూట పని చేయాలని నెమ్మాది కోరారు... మాత్రమే ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు రణపంగ కృష్ణ సిఐటియు నేరేడుచర్ల మండల కన్వీనర్ నీలా రామ్మూర్తి గ్రామపంచాయతీ మండల అధ్యక్షుడు దేవరకొండ కరుణాకర్, మాతంగి నాగయ్య ,కుమ్మరి రా,జు ఇతర కార్మికులు పాల్గొన్నారు.

## నాంపల్లి లో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



**నాంపల్లి,ఏప్రిల్ 18 (జనంసాక్షి)** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకగా ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు నిరుపేద కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నాయి. నాంపల్లి మండల కేంద్రంలో గల తాహసిల్దార్ కార్యాలయంలో శనివారం లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన కల్యాణలక్ష్మి చెక్కులను మండల తహసీల్దార్ దేవసింగ్,ప్రజా ప్రతినిధులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో భాగంగ మండల పరిధిలోని సుమారు 130 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ?1,01,116 చొప్పున చెక్కులను అందజేశారు.చెక్కుల పంపిణీ అనంతరం ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ ఆడపిల్ల పెళ్లి ఆర్థిక భారం కాకూడదన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోంది. గతంలో పెళ్లిళ్ల కోసం పేద ప్రజలు అప్పుల పాలయ్యేవారని, ఇప్పుడు ఈ ఆర్థిక సాయం ద్వారా ఎంతో మందికి మేలు జరుగుతోందని పేర్కొన్నారు. బాల్య వివాహాలను నిరోధించడంలో కూడా ఈ పథకం కీలక పాత్ర పోషిస్తోందని వారు తెలిపారుచెక్కులు అందుకున్న లబ్ధిదారులు మాట్లాడుతూ తమ బిడ్డల పెళ్లి సమయంలో ప్రభుత్వం చేసిన ఈ సహాయం మరువలేనిదని, కష్టకాలంలో ఆదుకున్న ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# 14 సంవత్సరాల నిండిన బాలికలకు ఉచితంగా వ్యాక్సిన్



**టేకులపల్లి,ఏప్రిల్ 18(జనంసాక్షి):** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సులానగర్ లో 14 సంవత్సరాలు నిండి 15 సంవత్సరాల లోపు వయస్సు గల 27 మంది బాలికలకు భవిష్యత్తులో గర్భాశయముఖ ద్వారా క్యాన్సర్ రాకుండా ఉండడానికి హ్యూమన్ పాపిలోమా వైరస్ వ్యాక్సిన్ (ఊఖఌలజీఇఇతినివ ) ఉచితంగా వేశారు.ఎన్నో పరీక్షల అనంతరం అత్యంత సురక్షితమైన, ఖరీదైన ఈ వ్యాక్సిన్ ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా అందిస్తున్నాయి ఈ వ్యాక్సిన్ వల్ల సర్వైకల్ క్యాన్సర్ రిస్క్ చాలా వరకు తగ్గుతుందని, హెచ్ పి వి వైరస్ ఇన్ఫెక్షన్ నుండి రక్షిస్తుందని,తద్వారా భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ వచ్చే అవకాశాలు చాలా వరకు తగ్గుతాయని, ప్రస్తుతం 14 సంవత్సరాలు నిండిన బాలికలకు మాత్రమే అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా ఈ వ్యాక్సిన్ వేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని లబ్ధిదారులైన బాలికలు అందరూ ఉపయోగించుకోవాలని వైద్యాధికారి డాక్టర్ కంచర్ల వెంకటేష్ కోరారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి, సూపర్వైజర్లు గుజ్జా విజయ,కౌశల్య సింగ్,నాగలక్ష్మి,కమల,రమాకుమారి సులోచన, స్వప్న,చంద్రకళ,ఫార్మసీ ఆఫీసర్ కిరణ్ కుమారి, ఈఎంఆర్ఎస్ సిబ్బంది భవాని, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే డా.గాదర్ కిషోర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు



**నూతనకల్ ఏప్రిల్18(జనంసాక్షి)**
మండలం పరిధిలోని మిర్యాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వార్డు మెంబర్ వేల్పుల కిరణ్ తో పాటు పలువురు నాయకులు శనివారం హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు నూతనంగా బిఆర్ఎస్ పార్టీలోకి చేరిన వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్ బిఆర్ఎస్ జిల్లా నాయకులు కనకటి వెంకన్న గౌడ్ బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలు గౌడ్ మాజీ వైస్ ఎంపీపీ జక్కి పరమేష్ గౌడ్ మండల బిఆర్ఎస్ నాయకులు రేసు వెంకటేశ్వర్లు గౌడ్ బిఆర్ఎస్ యువజన నాయకుడు వల్లమల్ల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

### ధాన్యం కొనుగోలు పైవచ్చిన "జనంసాక్షి " వార్తకు

# స్పందించిన రైతు,సిఐటియు సంఘాలు

- ధాన్యం కొనుగోలు చేయాలని రైతు సంఘాల ధర్నా,నిరసన
- తహసీల్దార్, ఏపీఎం లకు వినతి పత్రాలు




**పెనుబల్లి ఏప్రిల్18(జనంసాక్షి)**
ధాన్యం కొనుగోలు జాప్యం పై జనం సాక్షి పత్రికలో శనివారం వచ్చిన "మిల్లర్ల దయాదాక్షణ్యాల కోసం దాన్యం కొనుగోలు కేంద్రాల ఎదురుచూపులు" అనే శీర్షికతో వచ్చిన వార్తకు పెనుబల్లి మండల రైతు, సి ఐటియు సంఘాలు స్పందించాయి. పెనుబల్లి మండలం రైతు సంఘం ఆధ్వర్యం లో శనివారం తహసీల్దార్,ఐకెపి కార్యాల యాల వద్ద కొనుగోలు కేంద్రాల ద్వారా దాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని ధర్నా,నిరసన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం అధ్యక్షుడు చిట్టిమో దుల కృష్ణయ్య, సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్ ఆధ్వర్యంలో తహసీల్దార్ వీరభద్ర నాయక్, ఐకెపి ఎపిఎం కల్పన కు వినతి పత్రాన్ని అందజేశారు. రైతులు పండించిన పంట సకాలంలో ఐకెపి కొనుగోలు కేంద్రాల ద్వారా ఎందుకు కొనుగోలు చేయడం లేదని అధికారులను ప్రశ్నించారు. రైతుల వద్ద నుంచి ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయకపోవడం వలన రైతులు తీవ్ర ఇబ్బందులకు, ఆం దోళన కు గురవుతున్నారన్నారు. మిల్లర్లు రైతుల వద్ద నుండి కింటాకు 5 నుండి 10 కేజీలు తరుగు పేరుతో కోత విధిస్తామని దానికి రైతులు సరే అంటేనే అనే నిబంధనలు చెప్పి కాటాలు ప్రారంభం చేయకుండా రైతాంగానికి అన్యాయం చేస్తున్నారని అన్నారు. ఈ ఐదు,పది కేజీల కోత డ్రామా మిల్లర్లు ఆడుతున్నారా కొనుగోలు కేంద్రంలో సంబంధిత సిబ్బంది ఆడుతున్నారా అనేది ఎవరికీ అర్థం కావ ట్లేదని వారు అన్నారు. ఈ వ్యవహారం లో జిల్లా అధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాయం తిరుపతిరావు, రాజేశ్వరరావు, తడికమళ్ళ చిరంజీవి, మల్లెల శ్రీను, వంగా రాము తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రపహాడ్ యాదవులకు బేరీల పంపిణీ చేసిన సామాజికవేత్త సామ సవేందర్ రెడ్డి



**నూతనకల్ ఏప్రిల్18 (జనంసాక్షి)**
యాదవుల ఆరాధ్య దైవం అమ్మోరు ఆదిశక్తి శ్రీ శ్రీ శ్రీ గంగ దేవమ్మ తల్లి ఘనమైన జాతర సందర్భంగా పాత సూర్యాపేట గ్రామ వాస్తవ్యుడు ప్రాథమిక పాఠశాల ఎర్రపహాడ్ ఉపాధ్యాయుడు సామ సవేందర్రెడ్డి, శ్రీ శ్రీ గంగ దేవమ్మ తల్లి కృపాకటాక్షంతో శ్రీకృష్ణ యాదవ సంఘం ఎర్రపహాడ్ గార్లకు తన కుమారుడైన సామ జనమేజయేందర్ రెడ్డి పేరు మీదుగా సుమారు 26 వేల రూపాయలు విలువచేసే నాలుగు ఇత్తడి బేరీలు నాలుగు జోల్ల తాళాలు కాళ్ల గజ్జెలతొ కూడిన సామాగ్రిని వితరణ చేయడం జరిగింది శ్రీకృష్ణ యాదవ సంఘం సభ్యులు దాతను ఘనంగా సన్మానించి గంగమ్మ తల్లి ఆశీస్సులు ఆ యోధునిపై ఉండాలని, వేనోళ్ల కొనియాడటం జరిగింది ఈ బృహత్తర దాతృత్వ కార్యక్రమంలో పెద్ద గొల్ల శ్రీ నూకల అంజయ్య యాదవ్ సారగొల్ల కోడి రామచంద్రయ్య యాదవ సంఘ సభ్యులు గాడుదుల స్వామి యాదవ్ కొమ్మనబోయిన లింగయ్య యాదవ్ అశోక్ చీమల లింగయ్య, కోడి అవిలయ్య, నూకల లక్ష్మయ్య, చీమల అవిలయ్య, ఆవుల విష్ణుమూర్తి, కోడి అశోక్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రానికి భవిష్యత్తు ఆశాకిరణం కల్వకుంట్ల కవితక్క

## జాగృతి స్టీరింగ్ కమిటీ సభ్యులు సయ్యద్ ఇస్మాయిల్

**తుంగతుర్తి ఏప్రిల్ 18 (జనం సాక్షి)**
తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారమే ఏ జెండాగా ఉద్యమించే ఆశాకిరణం కల్వకుంట్ల కవితక్క కొత్త రాజకీయ పార్టీ రూపంలో మీ ముందుకు వస్తుందని తెలంగాణ ప్రజలు ఆశీర్వదించాలని తెలంగాణ జాగృతి స్టీరింగ్ కమిటీ సభ్యులు సయ్యద్ ఇస్మాయిల్ అన్నారు, శనివారం నియోజకవర్గ పరిధిలోని నూతనకల్ మధిరాల తుంగతుర్తి తిరుమలగిరి మండల కేంద్రాల్లో కవితక్క పెట్టబోయే కొత్త పార్టీ ఆవిర్భావ గోడ పోస్టర్లు ఆవిష్కరించి మాట్లాడారు, ఈ మేరకు ఆయా మండలాల్లో ఉన్న జాగృతి నాయకులతో సమావేశాలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 25న మేడ్చల్ జిల్లాలోని మునీరాబాద్ లో కవితక్క ఆధ్వర్యంలో కొత్త రాజకీయ పార్టీకి పురుడు పోసుకోవడం జరుగుతుందన్నారు, బలమైన ప్రజా ఉద్యమాలు నిర్వహించి ప్రజా వ్యతిరేక ప్రభుత్వాల నిర్లక్ష్యవైఖరిపై పోరాటాలు జరుపుతామని అన్నారు, సామాజిక తెలంగాణ లక్ష్యంగా మహిళలు విద్యార్థులు యువకులకు పెద్ద పీట వేస్తూ నీళ్లు నిధులు నియామకాలు గత ప్రభుత్వంలో తెలంగాణ ప్రజలకు సంపూర్ణంగా అందలేదు కావున ప్రశ్నించు, పోరాడు, పరిష్కరించు ,అనే నినాదం తో సామాజిక తెలంగాణ ధ్యేయంగా కవితక్క కొత్త పార్టీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు, మహిళలు విద్యార్థులు యువకులకు ఈ పార్టీలో పెద్ద పీట వేయనున్నట్లు తెలిపారు,



రాష్ట్రం కోసం ఉద్యమించి న ఉద్యమకారులపై ప్రభుత్వం కక్ష సాధింపు చేస్తోంది అన్నారు, పుష్కర కాలం గా జరిగిన పాలన ప్రజలకు ఫలాలు అందించలేదని ,సంపూర్ణ తెలంగాణ కోసం ఉద్యమించి సామాజిక తెలంగాణ సాధించుకునే వరకు పోరాడుతామని అన్నారు, ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించాల్సిన ప్రతిపక్షం కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి సహకరిస్తుందని విమర్శించారు, పాలకపక్షం ప్రతిపక్షం రెండు కూడా ఆర్థిక ప్రయోజనాల కోసం కలిసి పనిచేస్తున్నాయని విమర్శించారు, తెలంగాణ జాగృతి స్థాపించినప్పటి నుండి గత 20 సంవత్సరాలుగా తెలంగాణ ఉద్యమంలో కవితక్క జాగృతి సంస్థ ద్వారా అనేక ఉద్యమాలు పోరాటాలు చేసిందన్నారు, కవితక్క నేతృత్వం లో ప్రభుత్వ ఏర్పాటు చేయడమే లక్ష్యంగా జాగృతి శ్రేణులు పనిచేయాలని కోరారు రాష్ట్రంలో ఇంటి పార్టీని ఏర్పాటు దిశగా అడుగులు వేసిన క్రమంలో తెలంగాణలోని సబ్బండ వర్గాల ప్రజల ఆశీర్వాదం కోసం ప్రజల ముందుకు వస్తున్నట్లు తెలిపారు. కవితక్క ఆధ్వర్యంలో ఏర్పాటు కాబోయే నూతన పార్టీ ఈ ఆవిర్భావ సభకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షురాలు ఎస్ కృష్ణవేణి , రాష్ట్ర నాయకులు మందడి సోమిరెడ్డి తో పాటు ఆయా మండలాల మండల, జిల్లా నాయకులు జి శ్యామ్ నాయక్, ఎన్ చిరంజీవి, పి మహేష్, విప్లవ కుమార్,మహేశ్వరి , సై దమ్మ , జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్య కారణంతో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మృతి

**నూతనకల్ ఏప్రిల్18(జనంసాక్షి)**
మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు పంతంగి మహేష్ కొంతకాలంగా అనారోగ్య కారణాలతో ఇబ్బంది పడుతూ శనివారం ఉదయం తుది శ్వాస విడిచారు ఆయనకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు చిన్న వయసులో చనిపోవడం వల్ల ఆ కుటుంబం వీదినపడ్డదని గ్రామస్తులందరూ బాధాతప్త హృదయాలతో విలపిస్తున్నారు మహేష్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి తుంగతుర్తి ఏఎంసి చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు ఆ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటుందని వారు భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగలక్ష్మి గణేష్ యాదవ్ గ్రామ శాఖ అధ్యక్షుడు పల్స లింగయ్య గౌడ్ మాజీ ఎంపీటీసీ సభ్యులు మట్టపల్లి గంగయ్య యాదవ్ శ్రీనివాస్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జటంగి లింగయ్య యాదవ్ గూగులోత్ కృష్ణా నాయక్ రాజలింగం తదితరులు పాల్గొన్నారు.



## మహిళా రిజర్వేషన్‌కు వ్యతిరేకంగా ఓటేసిన ఇండియా కూటమిపై బీజేపీ మహిళా మోర్చా నిరసన

**భువనగిరి, ఏప్రిల్ 18 (జనంసాక్షి)**

యాదాద్రి భువనగిరి జిల్లాలో భారతీయ జనతా పార్టీ జిల్లా మహిళా మోర్చా ఆధ్వర్యంలో స్థానిక వినాయక చౌరస్తా వద్ద మహిళా రిజర్వేషన్ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసిన ఇండియా కూటమి పార్టీలపై నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు మాధురి చంద్ర మాట్లాడుతూ, మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే నారీశక్తి వందన్ చట్టం మహిళల సాధికారతకు కీలకమని అన్నారు. దేశవ్యాప్తంగా మహిళలకు రాజకీయంగా సమాన అవకాశాలు కల్పించేందుకు ఇది చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసిన ఇండియా కూటమి పార్టీలు మహిళల అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్నాయని విమర్శించారు. మహిళా ఓట్ల కోసం కాలయాపన చేసే రాజకీయాలను





సహించబోమని హెచ్చరించారు. ఈ నిరసనలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్స్ వంగేటి సుచరిత రెడ్డి, బండారు స్వర్ణలత, తుమ్మల యాస్మిన్, మహిళా మోర్చా నాయకులు బూరుగు రాణి, లక్కాకుల మాధవి, గుంటిపల్లి మహేశ్వరి, చామకూరి చిత్రలేఖ, యంజాల మల్లికా, కిసాన్ మోర్చా నాయకులు పడమటి జగన్మోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, జిల్లా కార్యదర్శి మేడికోటేష్, తడచిన మల్లారెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ కోళ్ల బిక్షపతి, సుర్వి శ్రీను, జిల్లా కార్యాలయ కార్యదర్శి మంగు నరసింహారావు, ఎండి మహమ్మద్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఉడత భాస్కర్, పట్టణ ఉపాధ్యక్షులు కొల్లూరు శ్రవణ్, కనుకుంట్ల రమేష్, కొలిచెలిమి మల్లికార్జున్, ఉషా కిరణ్, సత్యం, రాజు తుమ్మల నాగేష్, ఎరుపుల శివ తదితరులు పాల్గొన్నారు.



## వినియోగదారుల నమ్మకాన్ని పొందేలా నాణ్యమైన సేవలు

### శ్రీసాయి గ్లోబల్ మల్టీ బ్రాండ్ సర్వీసెస్ నిర్వాహకులు దారపునేని శ్రీనివాసరావు

**సూర్యాపేట (జనంసాక్షి):**

గత 27 సంవత్సరాల అనుభవంతో నాణ్యమైన సేవలను వినియోగదారులకు అందిస్తున్నామని శ్రీ సాయి గ్లోబల్ మారుతి అండ్ మల్టీ బ్రాండ్ సర్వీసెస్ నిర్వాహకుడు దారపునేని శ్రీనివాసరావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జె ఫంక్షన్ హాల్ సమీపంలో మారుతి నుండి మల్టీ బ్రాండ్ లోకి అడుగుపెట్టి రెండు సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా కస్టమర్లతో రిబ్బన్ కటింగ్ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాల సమస్యలను వేగంగా గుర్తించి, సమర్థవంతంగా పరిష్కరిస్తున్నామని చెప్పారు. తాము 27 సంవత్సరాలుగా ఈ రంగంలో ఉన్నామని, చిన్న సమస్యల నుంచి క్లిష్టమైన ఇంజిన్ లోపాల వరకు పరిష్కరించే సామర్థ్యం తమకు ఉందని తెలిపారు. కస్టమర్ల విశ్వాసమే తమ విజయానికి మూలమని పేర్కొన్నారు. ఆధునాతన పరికరాలతో పాటు అనుభవజ్ఞులైన మెకానిక్‌లతో సేవలు అందిస్తున్నామని చెప్పారు. తమపై నమ్మకం ఉంచి సేవలను వినియోగించుకుంటున్న కస్టమర్లకు ధన్యవాదాలు తెలిపారు. మరో పదిహేను మందికి ఉపాధి కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్ రెడ్డి హరిబాబు వల్లెం శేఖర్, దారపునేని వెంకటేశ్వర్లు, వెంకటకృష్ణ రావు, శ్రీకాంత్, రేపాల శ్రీనివాస్, రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి సందీప్, సతీష్, కృష్ణారెడ్డి, స్టాఫ్ సైదులు, విజయ్, లోకేష్, సారిక, తులసి, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## చండూరు మున్సిపాలిటీ కీలక ప్రకటన

### ఆస్తి పన్ను చెల్లింపుదారులకు 5 శాతం రాయితీ..!

**చండూరు, ఏప్రిల్ 18 (జనంసాక్షి)**



చండూరు పురపాలక సంఘం పరిధిలోని ఆస్తి యజమానులకు మున్సిపల్ కమిషనర్ ఎల్ మల్లేశం కీలక సూచనలు జారీ చేశారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్నును గడువులోగా చెల్లించి, ఐదు శాతం రాయితీని పొందే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. 5 శాతం రాయితీ పొందేదెలా..గత ఆర్థిక సంవత్సరానికి (2026 మార్చి 31 నాటికి) ఎటువంటి ఆస్తి పన్ను బకాయిలు లేని యజమానులు మాత్రమే ఈ ఐదు శాతం రాయితీకి అర్హులు. వారు 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మొత్తం ఆస్తి పన్నును ఈనెల 30వ తేదీలోగా పూర్తిస్థాయిలో చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ గతంలో ఏవైనా బకాయిలు ఉంటే, ఆ బకాయిలను కూడా ప్రస్తుత పన్నుతో కలిపి చెల్లించినట్లయితే, ఈ ఏడాదికి సంబంధించిన పన్నుపై ఐదు శాతం రాయితీ వర్తిస్తుందని కమిషనర్ తెలిపారు. అపరాధ రుసుము పడకుండా జాగ్రత్త. ఆస్తి పన్ను చెల్లింపులకు సంబంధించి పురపాలక శాఖ గడువులను ఖరారు చేసింది. ఏప్రిల్ - సెప్టెంబర్: ఈ ఆరు నెలల పన్నును జూన్ నెలాఖరులోపు చెల్లించాలి. అక్టోబర్ - మార్చి: ఈ ఆరు నెలల పన్నును డిసెంబర్ నెలాఖరులోపు చెల్లించాలి. ఒకవేళ ఈ గడువులోపు పన్ను చెల్లించని యక్షేత్రాల్లో, కంప్యూటర్ సిస్టం ద్వారా ఆటోమేటిక్‌గా అపరాధ రుసుము జత చేయబడుతుంది. దీనిపై చాలా మందికి సరైన అవగాహన లేకపోవడంతో అనవసరంగా జరిమానాలు కట్టాల్సి వస్తోంది. కావున, అపరాధ రుసుము భారానికి గురికాకుండా ఉండాలంటే ఏప్రిల్ నెలలోనే ముందస్తుగా పన్ను చెల్లించి, రాయితీని పొందాలని కమిషనర్ సూచించారు. పట్టణ ప్రజలందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని, సకాలంలో పన్నులు చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని చండూరు పురపాలక సంఘం కోరింది.




## జేఎన్‌టీయూ పాలక మండలిలో కాటేపల్లి నవీన్ బాబు

**ఖమ్మం రూరల్, ఏప్రిల్ 18(జనంసాక్షి):**

స్థానిక ప్రియదర్శిని మేధా కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు ని జె.ఎన్.టి.యూ హైదరాబాద్ పాలక మండలి సభ్యునిగా విశ్వవిద్యాలయ అధికారులు నియమించారు. శనివారం ఈ సందర్భంగా కళాశాల లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇది నా వ్యక్తిగత గౌరవం మాత్రమే కాకుండా, ప్రియదర్శిని విద్యా సంస్థల మొత్తం కుటుంబానికి, అలాగే ఖమ్మం జిల్లాకు లభించిన గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. గత రెండున్నర దశాబ్దాలుగా విద్యారంగంలో సేవ చేయడమే ధ్యేయంగా కొనసాగుతోందని, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించి, వారిని ఉన్నత స్థానాలకు చేర్చడం నా లక్ష్యం. 'కృషితో నాస్తి దుర్భిక్షం' అనే నమ్మకంతో ముందుకు సాగుతూ, విద్యాసంస్థల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. ఈ కొత్త బాధ్యతను మరింత బాధ్యతగా స్వీకరించి, ఇంజనీరింగ్ విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు, విద్యార్థుల భవిష్యత్తును బలోపేతం చేసేందుకు నా వంతు కృషి చేస్తానని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యను రూపుదిద్దడంలో ప్రత్యేక శ్రద్ధ చూపిస్తానని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ జిల్లాకు గర్వకారణం అని అభినందనలు తెలిపారు. విద్యారంగంలో ఆయన చూపించిన అంకితభావం, దూరదృష్టి, నిరంతర కృషి ఫలితంగా ఈ గౌరవ ప్రదమైన బాధ్యత లభించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. జె.ఎన్.టి.యూ హైదరాబాద్ పాలక మండలి సభ్యునిగా ఆయన సేవలు మరింత విస్తరించి, ఇంజనీరింగ్ విద్యా అభివృద్ధికి కీలకంగా నిలుస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ, హెచ్,ఓడిలు డాక్టర్ యం.వెంకటేశ్వరరావు, ఐ.నరసింహారావు, డి.రమేష్, డాక్టర్ పి. విజయలక్ష్మి, ఐ.అనిత, ఎన్.జయమ్మ, జి హరికృష్ణ, ఆర్ వి ఎన్ ఎస్ ప్రసాద్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ మినీ ప్లీనరీని విజయవంతం చేయండి

### గోపిరెడ్డి రమణారెడ్డి

**బూర్గంపహాడ్ ఏప్రిల్ 18 (జనంసాక్షి)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవ దినోత్సవానికి ముందుగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఈనెల 19 వ తేదీన సాయంత్రం 05 గంటలకు ఖమ్మం పట్టణంలోని మమత కాలేజీ గ్రౌండులో బిఆర్ఎస్ పార్టీ మినీ ప్లీనరీని నిర్వహించనున్నామని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి తెలిపారు. ఈ మినీ ప్లీనరీ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు ముఖ్యఅతిథిగా హాజరవనున్నారని తెలిపారు. బూర్గంపహాడ్ లో ఉన్న అన్ని అనుబంధ సంఘాల మండల అధ్యక్షులు, టౌన్ పార్టీ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్, బి ఆర్ టి యు నాయకులు, మాజీ ఎంపీపీ, మాజీ జడ్పిటిసిలు, సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, విద్యార్థి, యువజన నాయకులు, మాజీ వార్డు సభ్యులు, మహిళా నాయకులు, ఎస్ సి, ఎస్ టి, బి సి, మైనారిటీ ముఖ్య నాయకులు, సోషల్ మీడియా నాయకులు, ఉద్యమకారులు, కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ పాల్గొని ఈ మినీ ప్లీనరీని విజయవంతం చేయవలసిందిగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి కోరారు.

# డిజిటల్ జన గణన దిశగా తొలి అడుగు

### మర్రిగూడలో శిక్షణ తరగతులు

- 'జన గణన 2027' పూర్తిగా యాప్ ఆధారితం - కాగిత రహిత గణనకు ప్రభుత్వం కసరత్తు
- డేటా కచ్చితత్వమే దేశ భవిష్యత్తుకు పునాది అన్న ఛార్జ్ ఆఫీసర్ జక్కర్తీ శ్రీనివాస్

**మర్రిగూడ, ఏప్రిల్ 17 (జనంసాక్షి)**

స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో జరగబోయే మొట్ట మొదటి పూర్తిస్థాయి డిజిటల్ జన గణన-2027కు రంగం సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా మర్రిగూడ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 60 మంది ఉపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్లు కు ఈ మొదటి విడత ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లకు శిక్షణ తరగతులు శనివారం ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల ఛార్జ్ ఆఫీసర్ జక్కర్తీ శ్రీనివాస్ మాట్లాడుతూ "జన గణన అనేది కేవలం లెక్కలు తేల్చే ప్రక్రియ కాదు. రాబోయే పదేళ్లకు దేశ విధానాలు, నిధుల కేటాయింపు, రిజర్వేషన్లు, అభివృద్ధి పథకాలు అన్నీ ఈ డేటాపైనే ఆధారపడతాయి. కాబట్టి ఒక్క కుటుంబం, ఒక్క వ్యక్తి వివరాలు కూడా మిస్ కాకూడదు" అని స్పష్టం చేశారు. మాస్టర్ ఫీల్డ్ ట్రైనర్లు రజనీకాంత్, శంకరయ్య యాప్‌లో లాగిన్ అవ్వడం నుంచి, హౌస్ హోల్డ్ షెడ్యూల్ నింపడం, జియో-ట్యాగింగ్ చేయడం, డేటాను సింక్ చేయడం వరకు ప్రతి దశను ప్రాక్టికల్‌గా వివరించారు. గణన సమయంలో ఎదురయ్యే సవాళ్లు,




ప్రజల నుంచి సహకారం పొందే మెలుకువలు గురించి వివరించారు. వీటిని అధిగమించేందుకు ఆఫ్‌లైన్ డేటా ఎంట్రీ, తర్వాత సింక్ చేసే వెసులుబాటు యాప్‌లో ఉందని మాస్టర్ ఫీల్డ్ ట్రైనర్లులు తెలిపారు. ప్రజల్లో నమ్మకం కలిగించి, గణన ఆవశ్యకతను వివరించాలని ఎంపీడీఓ మునయ్య, ఎంఈఓ శారద సూచించారు. 2011 తర్వాత 16 ఏళ్లకు జరుగుతున్న ఈ జన గణన దేశ సామాజిక, ఆర్థిక ముఖచిత్రాన్ని ఆవిష్కరిస్తుంది. కుల గణన కూడా ఇందులో భాగమయ్యే అవకాశం ఉండటంతో దీనికి మరింత ప్రాధాన్యత ఏర్పడింది. క్షేత్రస్థాయి సిబ్బంది నిబద్ధతపైనే ఈ మహా యజ్ఞం విజయవంతమవుతుంది.

# గ్రామపంచాయతీ భవనం నిర్మాణం కోసం ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా


- పంచాయతీరాజ్ ఏఈ,కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి
- బాధ్యులను కాపాడే దిశగా వెనకేసుకొస్తున్న అధికారులు
- గ్రామ సర్పంచ్ రమాదేవి,మాజీ జెడ్పిటిసి సభ్యుడు మల్లి బాబు యాదవ్
- జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్న ప్రతినిధులు గ్రామ ప్రజలు
- గ్రామపంచాయతీ నిధులు దుర్వోగం చేసిన పంచాయతీరాజ్ ఏ ఈ కాంట్రాక్ట్ పై కఠిన చర్యలు తీసుకోవాలి





**కామేపల్లి,ఏప్రిల్ 19 (జనంసాక్షి):** కామేపల్లి మండల పంచాయతీరాజ్ శాఖ అధికారులు కాంట్రాక్టర్ తో కుమ్మక్కై కామేపల్లి మండలం పరిధిలోని రుక్కితండా గ్రామపంచాయతీ భవన నిర్మాణం బేస్ మెంట్ స్థాయిలో ఉన్నప్పటికీ బిల్లులు మంజూరు చేయడం జరిగిందని,గత తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉన్న ఇల్లందు నియోజక వర్గం శాసన సభ్యురాలు మాజీ ఎమ్మెల్యే భానోత్ హరిప్రియ నాయక్ గ్రామ పంచాయతీ నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన విషయం మండల ప్రజలు పాఠకులకు ఇదితమే కానీ రుక్కితండా గ్రామ పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణాన్ని పూర్తి చేయకుండా,నిర్లక్ష్యం వహించిన కాంట్రాక్టర్ అధికారులపై చర్యలు తీసుకోవాలని రుక్కి తండ గ్రామ ప్రజలు శనివారం నాడు కామేపల్లి ఎండిఓ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. ఎండిఓ రవీందర్ వెంటనే స్పందించి కామేపల్లి మాజీ జెడ్పిటిసి మల్లి బాబు యాదవ్ సర్పంచ్ రమాదేవి,మండల అధికారుల సమక్షంలో నాటి పంచాయతీరాజ్ ఏఈ కి ఫోన్ చేసి గ్రామ పంచాయతీ కి సంబంధించిన కార్యాలయం యొక్క పూర్తి వివరాలను, బిల్లుల మంజూరికి సంబంధించిన పత్రాలు గురించి అడగగా నిర్లక్ష్యంగా సమాధానం చెప్పాడని జరిగిందని సమాచారం. ఇవ్వకుండా వ్యవహరించాడని ఏఈ పై తగు చర్యలు తీసుకోవాలని వారు ఆరోపించారు. ఈ విషయంలో అధికారులు వెంటనే జోక్యం చేసుకొని ఏళ్ల తరబడి బేస్ మెంట్ లెవల్ లో ఉన్న భవనాన్ని వెంటనే నిర్మాణం చేయాలని రుక్కితండా సర్పంచ్ గుగులోతు రమాదేవి, మల్లి బాబు యాదవ్ అధికారులను కోరారు. గ్రామపంచాయతీ భవనం లేక స్థానిక పాఠశాల భవనంలో పాలకవర్గం సభ్యుల సమావేశాలు చేసుకోవడం జరుగుతుందని, వారు తెలిపారు. పంచాయతీ భవనం నిర్మాణం చేద్దా మనుకుంటే స్థలదాత కట్టని ఇవ్వకుండా అడ్డం తిరుగుతూ,నాకు ఆరోజు రావలసిన భూమి పరిహారం కింద డబ్బులు ఇస్తానని చెప్పి,ఏమి ఇవ్వలేదని,ఎలాంటి భూ అగ్రిమెంటు చేయించుకోలేదని,ఆ స్థలంలో నేను నా సొంత ఇల్లు కట్టుకుంటానని చెబుతున్నాడని,స్థలదాత అగ్రిమెంట్ లేకుండా గ్రామపంచాయతీ తీర్మానం లేకుండా,పంచాయతీ భవన నిర్మాణం ఎలా చేపట్టారని, బిల్లులు ఎలా మంజూరు చేశారని రుక్కితండా గ్రామ ప్రజలు ఎండిఓ ను నిలదీయడం జరిగింది.గత ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కొరకు. 500 జనాభా గల తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి ప్రత్యేకంగా గ్రామపంచాయతీ భవన నిర్మాణముల కొరకు 20 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగింది.కానీ అధికారులు కాంట్రాక్టర్ కుమ్మక్కై పనులు నిర్లక్ష్యం చేశారని వారు తెలిపారు. ఉన్నతాధికారులు వీటిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.ఈ విషయంపై గతంలో జనంసాక్షి దినపత్రికకు రావడం పాఠకులకు విధితమే జనంసాక్షి లో వచ్చిన వార్తలును ప్రజలు స్పందించి యజమాన్యాన్ని అభినందించారు.ఈ విషయంపై మండల ఎంపీడీవో రవీందర్ కు వివరణ కోరగా వెంటనే గ్రామ పంచాయితీ భవనం నిర్మాణ చేపట్టేటట్టు ఆదేశాలు ఇచ్చామని ఆయన తెలిపారు. నేటి నుండి కానీ ఇప్పటివరకు ఆ గ్రామ పంచాయతీ భవన నిర్మాణము చేపట్టడం లేదు. మండల ఎంపీడీఓ ని అడగడంతో జోక్యం చేసుకొని గ్రామపంచాయతీ భవనం నిర్మిస్తామని కాంట్రాక్టర్ ను పిలిపించి వారితో నిర్మిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పర్మిశెట్టి సాంబయ్య,గుగులోత్ కిషన్ కురసం రామ్మూర్తి,బానోత్ అశోక్ జాటోత్ సాయికుమార్, ఉబ్బని బాబు బానోతు దాన్యా నాయక్,లాకావత్ రాములు,కురసం రవి,ముత్తబోయిన సత్యనారాయణ చిన్నబోయిన కృష్ణ, చిన్నబోయిన కుమార్, ఎజ్జు సతీష్, బొమ్మగాని సుఖేందర్, కోట రాజా గుంట్ల వెంకటేష్,కొంకట్ల భద్రయ్య,గుగులోత్ రవి మేకల మల్లికార్జునరావు లాకావత్ నెహ్రూ, లాకావత్ నరేష్ బానోత్ దేవ్ సింగ్, మాలోత్ వీరన్న తదితరులు పాల్గొన్నారు. గత తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం హయాంలో ఉన్న పాలకవర్గం సభ్యులు అధికారులు కుమ్మక్కై గ్రామపంచాయతీ భవనం నిర్మాణం చేపట్టకుండా. ఎలాంటి అగ్రిమెంట్లు తీర్మానం లేకుండా ప్రైవేట్ భూమి లో నిర్మాణం చేపట్టినారు.సదర భూ యజమాని అనుమతి లేకుండా అతనికి నష్టపరిహారం ఇవ్వకుండా ఇప్పుడు మాకేమీ తెలియదని బుకాయిస్తున్నారు. అని రుక్కితండా గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోత్ రమాదేవి ఆరోపించారు.








## మహిళా వ్యతిరేక కాంగ్రెస్ , దాని తోక పార్టీలను
# దేశం నుండి తరిమికొట్టాలి

**-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి..**

**-బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం..**



**సంస్థాన్ నారాయణపురం. ఏప్రిల్ 18. ( జనం సాక్షి ):** పార్లమెంటులో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించాలని బిల్లును కేంద్ర ప్రవేశపెడితే ఆ మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ పార్టీ మరియు దాని తోక పార్టీలు వ్యతిరేకించినందుకు నిరసనగా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు రాజు గౌడ్ గారి ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తాలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా దోనూరు వీరారెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించి మహిళా సాధికారత దిశగా గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ గారు అడుగులు వేస్తుంటే మహిళా వ్యతిరేక శక్తులు మహిళలను కేవలం వంటింటి కుందేలుగా చూస్తూ వారి ఓట్లతోటి గద్దెనెక్కి వారిని ఉచిత బస్సులకు పరిమితం చేయాలని కుయుక్తులతో కాంగ్రెస్ పార్టీ ఇవాళ పార్లమెంట్లో మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకం చేయడం అనేది మహిళలను తీవ్రంగా అవమానించినట్టుగా భారతీయ జనతా పార్టీ పర్యనిస్తుంది . ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్,జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు భాస్కర నరసింహ గౌడ్,జిల్లా కౌన్సిల్ సభ్యులు దాసోజు వెంకటాచారి,మండల ప్రధాన కార్యదర్శి చిలివేరు వెంకటేష్,సర్వేల్ ఉపసర్పంచ్ కట్కూరి భాస్కర్ గౌడ్,మండల నాయకులు కట్కూరి లక్ష్మీ వెంకటేష్ గౌడ్, భూసా శీను,బీజేవైఎం మండల అధ్యక్షులు ఉష్కాగుల గిరిబాబు గౌడ్ బిజెపి సీనియర్ నాయకులు గొల్లూరి యాదగిరి సాగర్, నెల్లికంటి శ్రీశైలం యాదవ్,సూరపల్లి జవహర్, మూడవ వార్డు సభ్యులు సింగం బిక్షపతి,అచ్చిని రవి,అచ్చిని ప్రవీణ్, శిఖలంమెట్ల వెంకటేష్ మరియు బిజెపి పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## నల్లబ్యాడ్జీలతో కార్మిక జేఏసీ నిరసన



**బూర్గంపహాడ్ ఏప్రిల్ 18 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్మిక సమస్యలు తక్షణం పరిష్కరించాలని కార్మిక జేఏసీ ఆధ్వర్యంలో శనివారం ఐటీసీ కర్మాగారం అడ్మిన్ బ్లాక్ వద్ద పెద్ద ఎత్తున కార్మికులు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. 13వ వేతన ఒప్పందంలో పెండింగ్ సమస్యలు పరిష్కరించడంలేదని, 14వ వేతన ఒప్పందం కార్మికులకు ఆమోదయోగ్యంగా రూ.22 వేలకు తగ్గకుండా చేయాలని, కార్మికులందరికీ 100శాతం అన్లిమిటెడ్ మెడికల్ స్కీంను తీసుకురావాలని డిమాండ్ చేశారు. అడ్మిన్ బ్లాక్లో కార్మికులంతా నల్లబ్యాడ్జీలు ధరించి తమ నిరసన తెలిపారు. జేఏసీ నాయకులు మాట్లాడుతూ కార్మికులకు కొత్త క్వార్టర్ల నిర్మాణం చేపట్టాలని, షటిల్ కోర్టు, జిమ్ ఏసీ, బైక్ స్టాండ్, లాంగ్ సిక్ కార్మికులకు డిపెండెంట్ ఉద్యోగాలు తదితర సమస్యలు ఐటీసీ యాజమాన్యం తక్షణమే పరిష్కరించాలని, లేనిపక్షంలో కార్మిక జేఏసీ తీసుకునే వ్యతిరేక నిర్ణయాలకు గుర్తింపు సంఘం, యాజమాన్యం పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు, కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## తహశీల్దార్ నీ సన్మానించిన ప్రెస్ క్లబ్

**అన్నపురెడ్డిపల్లి ఏప్రిల్ 18 ( జనంసాక్షి)** అన్నపురెడ్డిపల్లి మండలంలో నూతన తహసీల్దార్ స్వర్ణకు ప్రెస్ క్లబ్ సభ్యుల నుంచి ఘన సన్మానం జరిగింది. స్థానికంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు ఆమె సేవలను ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు.మండలంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆమె పరిపాలనా వ్యవహారాలను సమర్థంగా నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండటం, సమస్యలను వేగంగా పరిష్కరించడంలో చూపుతున్న చొరవకు గుర్తింపుగా ఈ సన్మానం నిర్వహించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా తహసీల్దార్ స్వర్ణ మాట్లాడుతూ,ప్రజలకు మెరుగైన సేవలు అందించడం తన బాధ్యతగా భావిస్తున్నానని, మీడియా సహకారం ఎల్లప్పుడూ అవసరమని పేర్కొన్నారు.ప్రెస్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ, అధికారిగా ఆమె తీసుకుంటున్న చర్యలు ప్రజలకు మేలు చేస్తున్నాయని,భవిష్యత్తులో కూడా ఇదే విధంగా సేవలు కొనసాగించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కుంజ వెంకట్ కొమరం భీమ్, ఉపాధ్యక్షులు ఈలప్రోలు వీరరాఘవులు జనం సాక్షి, గుడిమెట్ల రమేష్ ప్రజా దర్బార్, ఆకుల శివ ప్రజావారధి, నున్న బుజి కృష్ణ ప్రజాజ్యోతి, వీరబోయిన సీతారాములు నవ భూమి, స్థానిక పాత్రికేయులు పాల్గొన్నారు.



# రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## ○రైతులకు మెరుగైన సేవలందిస్తున్న ఆంధ్ర బ్యాంక్.. ○ఏదులాపురం మున్సిపాలిటీ చైర్ పర్సన్ అనిత..

**ఖమ్మం రూరల్,ఏప్రిల్ 18 (జనంసాక్షి):**
రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎదులాపురం మున్సిపాలిటీ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ డివిజన్ లోని గుర్రాలపాడు లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిం చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జిల్లాలోనే వరి కొనుగోలు కేంద్రాలలో నెంబర్ వన్ స్థానాన్ని దక్కించుకున్న ఏకైక సొసైటీ టేకులపల్లి ఆంధ్ర బ్యాంక్ సొసైటీ, రైతులకు మెరుగైన సౌకర్యాలను కల్పిస్తూ వారు తీసుకొచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు ఎగుమతి చేస్తూ జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచిందని,నాకు పదవి వచ్చి ఆరు నెలలు కూడా కాలేదు.. కానీ ఈ సొసైటీ గురించి నేను గతంలోనే విన్నాను. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అనునిత్యం వారికి అండగా ఉండి వారి ధాన్యాన్ని కొనుగోలు చేస్తారని పేర్కొన్నారు. బ్యాంక్ ఉన్నతాధికారులు కూడా ఎప్పటికప్పుడు సెంటర్లను పర్యవేక్షిస్తూ సిబ్బందికి తగు సూచనలు ఇవ్వడం హర్షించదగ్గ విషయమని అన్నారు.

**దళారుల మాటలు నమ్మొద్దు**

**ఏఎంసీ చైర్మన్ హరినాథ్ బాబు**



రైతులు దళారుల మాటలు నమ్మి మోసపోకండి.. రాష్ట్రంలో ఉన్నది ప్రజా ప్రభుత్వం. రైతులకు ఎప్పటికప్పుడు కావలసిన ప్రతి అవసరాన్ని తీర్చే ప్రభుత్వం మనది. మీకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న నా దగ్గరకు తీసుకురండి. పరిష్కారమయ్యే దిశగా బ్యాంకు సిబ్బందితో, ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరిస్తాను.

**మిగిలిన సెంటర్ తో పోలిస్తే మా సెంటర్ భేష్**

**7వ వార్డు కౌన్సిలర్ బుర్ర మహేష్**

నేను రైతు బిడ్డను... రైతులు పడే కష్టాన్ని నా చిన్నతనం నుండి నేను చూస్తున్నాను. నేను కూడా గత 10 ఏళ్ల నుండి వ్యవసాయం చేస్తున్నాను. మిగిలిన సెంటర్లతో పోలిస్తే మా సొసైటీ నూటికి నూరుపాళ్ళు చాలా గొప్పది. దాదాపు అన్ని కొనుగోలు కేంద్రాలలో రైతులు తీసుకొని వచ్చిన ధాన్యానికి కొర్రీలు పెడుతూ వారిని ముప్పు తిప్పలు పెడతారు కానీ మా దగ్గర అలాంటిది జరగదని అన్నారు.రైతు వ్యవసాయ భూమి మా పరిధిలో లేకున్నా ఈ కేంద్రానికి తీసుకొని వస్తే ఆ వడ్లను కూడా మా సొసైటీ ఎగుమతి చేస్తుంది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ తమ్మినేని నవీన్, ఖమ్మం రూరల్ తహసిల్దార్ వినయేందర్ రెడ్డి, ఐదవ వార్డ్ కౌన్సిలర్ బానోతు ప్రసాద్, బ్యాంక్ సీఈఓ బుర్ర అశోక్, పి పి సి ఇంచార్జ్ శేఖర్ రెడ్డి, ఏఈఓ ఆదర్శ్, వీఆర్వో వీరబాబు, రైతులు దొడ్డ శ్రీనివాసరావు, దొడ్డ చంద్రయ్య, కుర్నావెంకలు తదితరులు పాల్గొన్నారు.



## బాధితురాలికి 'నేస్తం' ట్రస్టు ఆర్థికసాయం

**బూర్గంపహాడ్ ఏప్రిల్ 18 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- భద్రాచలం పట్టణంలోని రాజుపేట కాలనీకి చెందిన గేదెల లక్ష్మి పక్షవాతంతో ఆరేళ్లుగా మంచాన పడి ఉందని, భర్త లక్ష్మీనారాయణ మధుమేహంతో బాధపడుతున్నారని తెలుసుకుని బూర్గంపహాడ్ మండల పరిధిలోని మోరంపల్లిబంజర్ కు చెందిన 'నేస్తం చారిటబుల్ ట్రస్టు' ఆధ్వర్యంలో శనివారం ఆమె నివాసానికి వెళ్లి ట్రస్టు బాధ్యులు రూ. 10వేలు ఆర్థికసాయం అందించారు. ఈ సందర్భంగా ట్రస్టు చైర్మన్ బత్తుల రామకొండారెడ్డి మాట్లాడుతూ భర్తకు వచ్చే ఆసరా పింఛనుతోనే జీవనం సాగిస్తున్నారని స్థానికుల ద్వారా తమ దృష్టికి రావడంతో ట్రస్టు సభ్యులతో కలిసి ఈ ఆర్థికసాయం అందించినట్లు తెలిపారు. నిరుపేదలకు సహాయం చేయడంలో ట్రస్టు ఎప్పుడూ ముందుంటుందని, ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు వైస్ చైర్మన్ చింతా అంకిరెడ్డి, గౌరవ సలహాదారులు బత్తుల రామకొండారెడ్డి, సభ్యులు కైపు రమేష్రెడ్డి, దుగ్గిరెడ్డి బాలనారాయణరెడ్డి, స్థానికులు రంగారావు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**ఉద్యమకారుల ఫోరం మైనార్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఎస్ కె చాంద్**

**సదస్సుకు తరలి వెళ్లిన ఉద్యమకారులు**

**రామన్నపేట, ఏప్రిల్ 18 (జనంసాక్షి):**
ఎన్నికల సమయంలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను తెలంగాణ ప్రభుత్వం నెరవేర్చాలని ఉద్యమకారుల ఫోరం మైనార్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఎస్ కె చాంద్ డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాదులో నిర్వహించనున్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశానికి రామన్నపేట మండలం ఉద్యమకారులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ప్రభుత్వ స్థలము 25 వేల రూపాయల పెన్షన్, నిజమైన ఉద్యమకారుల గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు నోముల శంకర్ మండల ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి ఇమామ్, ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకులు గడ్డం యాదగిరి, ఉద్యమ నాయకులు మందడి రవీందర్ రెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షులు మద్దెగల్ల నరసింహ, ఉద్యమ నాయకులు కొండ మల్లేష్, కైరంకొండ సంతోష్, వంగాల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ మహిళా వ్యతిరేకి

**బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి**

**కాంగ్రెస్ పార్టీకి చెందిన దిష్టిబొమ్మను దహనం**

**నల్లగొండ ప్రతినిధి, ఏప్రిల్ 18,జనంసాక్షి:**
మహిళల సాధికారతకు అడ్డంకిగా నిలుస్తున్న కాంగ్రెస్ పార్టీ వైఖరిని తీవ్రంగా ఖండిస్తూ, నక్రేకల్ పట్టణం లో బీజేపీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి మాట్లాడుతూరిజర్వేషన్ బిల్లుపై కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరిని ప్రదర్శిస్తూ, మహిళలకు న్యాయం చేయకుండా కేవలం రాజకీయ లాభాల కోసం మాత్రమే మాట్లాడుతోంది. దేశంలో మహిళలకు సమాన హక్కులు కల్పించాలన్న నిజమైన సంకల్పం కాంగ్రెస్‌కు ఎప్పుడూ లేదని ఈ ఘటన మరోసారి రుజువు చేసింది. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు కాంగ్రెస్ పార్టీకి చెందిన దిష్టిబొమ్మను దహనం చేసి, తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. మహిళల అభివృద్ధికి అడ్డంగా నిలిచే శక్తులపై పోరాటం కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు. బీజేపీ ప్రభుత్వం మహిళల సాధికారత కోసం ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకుంటూ, మహిళల రిజర్వేషన్ బిల్లును అమలు దిశగా తీసుకెళ్తోంది. కానీ కాంగ్రెస్ పార్టీ మాత్రం ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, మహిళల ఆశలను వమ్ము చేస్తోంది. ఈ నిరసన కార్యక్రమంలో పలువురు నాయకులు, మహిళా కార్యకర్తలు, యువజన నాయకులు పాల్గొన్నారు. మహిళల హక్కులను కాపాడేందుకు మా పోరాటం కొనసాగుతుంది.

## వేతన ఒప్పంద చర్చలు జేఏసీతో జరిపకపోతే విధుల బహిష్కరణ..



**బూర్గంపహాడ్ ఏప్రిల్ 18 (జనంసాక్షి)**
కొత్తగూడెం జిల్లా :- 14వ వేతన ఒప్పంద చర్చలను కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీతో జరిపించకపోతే రానున్న రోజుల్లో 4వేల మంది కార్మికులతో కలిసి విధులు బహిష్కరించి నిరసన తెలుపుతామని కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ కన్వీనర్ పాటి సోమిరెడ్డి, కో-కన్వీనర్లు సానికొమ్ము రామచంద్రారెడ్డి, ఎండీ. యాకూబ్పాషా, బల్లెం నాగయ్యలు హెచ్చరించారు. 24 రోజులుగా దీక్షలు చేస్తున్నా ఐటీసీ యాజమాన్యం కార్మికుల గోసను పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. ఈ దీక్షలో సానికొమ్ము రామచంద్రారెడ్డి, ఆకిని సర్వేశ్వరరావు, బల్లెం నాగయ్య, ఆనికి చందర్రావులు పాల్గొనగా బీఆర్టీయూ జిల్లా । అధ్యక్షుడు సానికొమ్ము శంకర్రెడ్డి, సారపాక సేవాలాల్ సేన పట్టణ ఉపాధ్యక్షుడు గుగులోత్ శంకర్, బీఎంఎస్ అధ్యక్షులు అశోక్ రెడ్డిలు వారికి పూలమాల వేసి సంఘీభావం తెలిపారు. జేఏసీ బాధ్యులు మాట్లాడుతూ లేబర్ కమిషన్ సైతం వారం రోజులు ఐటీసీ యాజమాన్యానికి కార్మిక సమస్యలపై స్పష్టత ఇవ్వాలని ఆదేశించిందని, ఈలోగా యాజమాన్యం సమస్యలను పరిష్కరించకపోతే సమ్మెకు సైతం వెనుకాడేదిలేదని హెచ్చరించారు. ఈ దీక్షా శిబిరంలో జేఏసీ సభ్యులు, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లు, డీలిమిటేషన్ వ్యతిరేకిస్తే పుట్టగతులుండవు

**బీజేపీ నేతల మండిపాటు**



చండూరు, ఏప్రిల్ 18 (జనంసాక్షి) పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన డీలిమిటేషన్ మరియు మహిళా రిజర్వేషన్ బిల్లులకు కాంగ్రెస్, ఇండియా కూటమి పక్షాలు మద్దతివ్వకపోవడంపై భారతీయ జనతా పార్టీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా సాధికారతకు అడ్డుపడుతున్న పార్టీలకు భవిష్యత్తులో పుట్టగతులుండవని బీజేపీ జిల్లా నాయకులు అన్నెపర్తి యాదగిరి హెచ్చరించారు. చండూరులో ఉద్రిక్తత ఈ నిరసన కార్యక్రమం చండూరు మున్సిపల్ కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు ఆధ్వర్యంలో జరిగింది. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లులను వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్, ఇతర విపక్షాల దిష్టిబొమ్మలను దహనం చేసేందుకు బీజేపీ శ్రేణులు ప్రయత్నించగా, పోలీసులు అక్కడకు చేరుకుని అడ్డుకున్నారు. ఈ క్రమంలో బీజేపీ నాయకులకు, పోలీసులకు మధ్య స్వల్ప తోపులాట జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్న బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. పలు కీలక అంశాలను లేవనెత్తారు. డీలిమిటేషన్ ప్రక్రియ వల్ల యువతకు రాజకీయాల్లో సేవ చేసే అవకాశం లభిస్తుందని, దీనిని అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వాన్ని గద్దె దించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు భూతరాజు శ్రీహరి, ఉప సర్పంచ్ పల్లపు స్వామి, పార్టీ ప్రధాన కార్యదర్శులు ఆవుల అశోక్ యాదవ్, పద్సనబోయిన శ్రీను, సోమ శంకర్, జిల్లా నాయకులు పేర్ల గణేష్, దోటి కిరణ్, తడకమళ్ళ శ్రీధర్, గంజి వెంకటేశం, బొబ్బల శివ, నలపరాజు యాదగిరి, దోటి శివ, చెరిపల్లి కృష్ణ, నలపరాజు సత్తయ్య, భూతరాజు వేణు, పగిళ్ళ చంద్రశేఖర్, గొల్లూరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఇండియా ఓటమికి వ్యతిరేకంగా నిరసన



**నేరేడుచర్ల( జనంసాక్షి ):**
నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం నిన్న లోకసభ లో ప్రవేశ పెట్టిన మహిళా బిల్లుకు వ్యతిరేకంగా ఇండి కూటమి ఎంపీలు రాహుల్ గాంధీ నాయకత్వంలో వ్యతిరేక ఓటు వేసినందుకు నిరసనగా నేరేడుచర్ల లో బిజెపి మండల,పట్టణ అధ్యక్షులు కొణతం. నాగిరెడ్డి,చింతకుంట్ల రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చల్లా.శ్రీలత రెడ్డి మాట్లాడుతు రాహుల్ గాంధీ నాయకత్వంలోని ఇండి కూటమి గత 4 దశాబ్దాలుగా మహిళా బిల్లుని పెండింగ్ లో పెడుతూ డ్రామాలు ఆడుతున్నారు దక్షిణాది రాష్టాలకు అన్యాయం జరుగుతుంది అని డ్రామాలు ఆడుతున్నారు అని అన్ని రాష్ట్రాలకు సమాన స్థాయిలో ఎంపీ సీట్లు పెంచడం జరుగుతుంది అని అన్నారు. రాబోయే రోజుల్లో మహిళలు కాంగ్రెస్ పార్టీ కి, ఇండియా కూటమి పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్ల.నరేందర్ రెడ్డి,సంకలమద్ది సత్యనారాయణ రెడ్డి,బాల వెంకటేశ్వర్లు, శంకర్ రెడ్డి,కాలం నాగయ్య, నందిపాటి. హిందూజా, ఉరిమల్ల. రామూర్తి, కొప్పు.లక్ష్మినారాయణ, కాలం శైలజ,తాళ్ల పద్మ, విమల, నాగమ్మ, కృష్ణవేణి, చంద్రకళ, మౌనిక, నాగమణి,నారాయణ రెడ్డి, ఆరె. సైదులు, దేవిరెడ్డి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హౌస్ లిస్టింగ్ ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించాలలి

## కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్





**నూతనకల్ ఏప్రిల్18(జనంసాక్షి)**

జిల్లాలో జన గణన 2027 కార్యక్రమంలో భాగంగా మొదటి విడత శిక్షణా కార్యక్రమము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతనకల్ లో జరుగుతున్నందున జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ హాజరై జన గణన నిర్వహించే న్యూమరేటర్స్, సూపర్వైజర్స్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొని తగు సూచనలు జారీ చేశారు మొదట విడతగా హౌస్ లిస్టింగ్ చేయవలసి ఉన్నందున ఏ ఒక్క గృహము కూడా వదిలిపెట్టకుండా ప్రతి వీధిలో ఆ చివరి నుండి ఈ చివరి వరకు మధ్యలో గృహాలను వదిలేయకుండా హౌస్ లిస్టింగ్ పకడ్బందీగా చేయాలని కలెక్టర్ ఆదేశించారు సిఎంఎంస్ పోర్టల్ నందు మొబైల్ అప్లికేషన్ ద్వారా పూర్తి చేయాలని ఆదేశించారు.

తదుపరి ఆశా వర్కర్లతో మాట్లాడి గ్రామములో ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు గ్రామములో అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి అని సూచించినారు ఉపాధి హామీ పని ప్రదేశాలలో, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని వేసవికాలంలో వడదెబ్బపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ శ్రీనివాసరావు, తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత, ఎంఈఓ రాములు నాయక్, ఎమ్మార్పీలు కొరివి మధు, వెంకన్న, ఏఎస్ఓ సందీప్, ఎన్యూమరేటర్లు, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# వ్యవసాయచట్టాలు సంక్షేమ పథకాలపై న్యాయ సేవ అవగాహన

**సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా జూనియర్ సివిల్ జడ్జి అపూర్వ రవళి**

**పెన్ పహాడ్ ఏప్రిల్ 18 (జనంసాక్షి) :**

వ్యవసాయ చట్టాలు, సంక్షేమ పథకాలు న్యాయ సేవలపై మొదటి అదనపు జిల్లా జూనియర్ సివిల్ జడ్జ్ అపూర్వ రవళి అవగాహన కల్పించారు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని వ్యవసాయ న్యాయ సహాయ కేంద్రంలో, రైతు సమాజ ప్రయోజనం కోసం వ్యవసాయ చట్టాలు, సంక్షేమ పథకాలపై న్యాయ అవగాహన కల్పించారు. సందర్భంగా మాట్లాడుతూ భారతదేశానికి రైతు వెన్ను వెన్నుముక ఆర్థికపరమైన సమస్యల వల్ల రైతుల ఆత్మహత్యలు చేసుకోవడం పరిష్కారం కాదని అదే విధంగా ప్రభుత్వాల ద్వారా చాలా పథకాలు అందుబాటులో ఉన్నాయని వాటిని తెలుసుకొని వాటిని అనుసరించడం ఆచరణలో పెట్టడం ద్వారా వారితో పాటు వారి కుటుంబాలు కూడా బాగుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నూకల సుదర్శన రెడ్డి, జాయింట్ సెక్రెటరీ పాసాల బాలరాజు , స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ పత్తిపాక రాధాకృష్ణ , డి. ఎల్. ఎస్. ఎ నామినేటెడ్ మెంబర్ గుంటూరు మధు భారసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మీసాల శ్రీనివాస మండల తాసిల్దార్ రాజశేఖర్ రెడ్డి , ఎంపీడీవో ఏ జానయ్య,ఎం.ఏ.ఓ. అనిల్ కుమార్ , లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బట్టిపల్లి ప్రవీణ్ కుమార్, కే ప్రియదర్శిని, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, పారా లీగల్ వాలంటీర్స్ మీసాల నాగయ్య, గజ్జల ధర్మారెడ్డి, ఒగ్గు ప్రవీణ్, వరకాల అంజయ్య, సోమన్న, తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తాం:మున్సిపల్ కమిషనర్. శరత్ చంద్ర



**నల్లగొండ ప్రతినిధి,ఏప్రిల్ 18,జనంసాక్షి:**

వేసవి ఏర్పాట్లు, మౌలిక సదుపాయాలు, ఆదాయ వృద్ధి, ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై కమిషనర్ సమీక్ష సమావేశం.నల్గొండ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులు, ఇంజినీరింగ్, రెవెన్యూ, శానిటేషన్ సిబ్బంది, వార్డు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించబడింది. పట్టణంలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, వేసవి నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలు, ఆదాయ వృద్ధి, ప్రజా సమస్యల పష్కారంపై కమిషనర్ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.కమిషనర్ శరత్ చంద్ర మాట్లాడుతూ ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద ప్రజలకు ఉపశమనం కల్పించేందుకు షేడ్ నెట్ ఏర్పాటు చేయుటకు అనువైన ప్రదేశాలను గుర్తించి వెంటనే పనులు ప్రారంభించి సోమవారంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా పట్టణంలోని ప్రధాన ప్రదేశాల్లో సమ్మర్ వాటర్ పాయింట్లు (చలివేంద్రాలు) వెంటనే ఏర్పాటు చేసి ఈరోజు నుంచే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.అదేవిధంగా ట్రేడ్ లైసెన్సులు, నీటి పన్ను వసూళ్లు, పెన్షన్ దరఖాస్తులు సహా సంబంధిత వార్డుకు సంబంధించిన అన్ని పనులు సమర్ధవంతంగా నిర్వహించాలని, ప్రజా ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కమిషనర్ స్పష్టం చేశారు.నల్గొండ మునిసిపల్ కార్పొరేషన్ ఆదాయ వృద్ధికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి రెవెన్యూ పెంపు దిశగా కృషి చేయాలని, అదే సమయంలో ప్రజా సమస్యల పరిష్కారంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కమిషనర్ సూచించారు. అవసరమైన చోట శాఖల మధ్య సమన్వయం పెంచి పనులు వేగవంతం చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. రాములు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పి. అశోక్, కార్తీక్, అసిస్టెంట్ ఇంజనీర్లు దిలీప్, అసీం బాబా, ప్రవీణ్, శానిటరీ సూపర్వైజర్ జి. శ్రీనివాస్, శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రదీప్ రెడ్డి, రెవెన్యూ అధికారి శివరాం రెడ్డి, టీఎంసీ శ్రీనివాస్, వార్డు అధికారులు పాల్గొన్నారు.



కేఎంపి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలివేంద్రానికి దాతలు మజ్జిగ పంపిణీ చేసి సహకరించడం అభినందనీయమని కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా కేఎంపీ హెల్పింగ్ హాండ్స్ వెల్ఫేర్ సొసైటీకి పరమేశ్వర మొబైల్స్ శనివారం మజ్జిగ అందించారు. ఈ సందర్భంగా పరమేశ్వర మొబైల్స్ నిర్వాహకులు శుక్ రాజ్ ను కేయంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు, సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏరుకొండ రాము, కూన భానుచందర్, శ్రీను నాయక్, హరీష్, గోపిక తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి, కొండమల్లేపల్లి





## టీవీ నిర్ధారణ శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్

**బీబీనగర్ (జనంసాక్షి):**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఏర్పాటుచేసిన( టీబీ ముక్త్ భారత్ ) టీబీ నిర్ధారణ శిబిరాన్ని శనివారం బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్, (NVBDC) ప్రోగ్రాం ఆఫీసర్ వంశీకృష్ణ,, పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ మౌనిక రెడ్డి, పావని, సూపర్ వైజర్ ప్రభాకర్, ఆరోగ్యమ్మ, శాంతాకుమారి, పద్మజ. భాస్కర్, కవిత, వసంత, విజయ పాల్గొన్నారు.

# ఉద్యోగులు సంఘటితంగా ఉండాలి

**జిల్లా నాన్ గెజిటెడ్ వెటర్నరీయన్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక**



**సూర్యాపేట (జనంసాక్షి):** ఉద్యోగులు సంఘటితం గా ఉన్నప్పుడే సమస్యలు పరిష్కాం మవు తాయని తెలంగాణ నాన్ గెజిటెడ్ వెటర్నరీయన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు బింగి సురేష్, అభిషేక్ అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో జిల్లా నాన్ గెజిటెడ్ వెటర్నరీయన్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని వెటర్నరీ డిపార్ట్మెంట్లో పని చేసే నాన్ గెజిటెడ్ వెటర్నరీ ఉద్యోగుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగులందరూ ఐక్యంగా ఉండి రావాల్సిన బెనిఫిట్స్ ను సాధించాలన్నారు.జిల్లా నాన్ గెజిటెడ్ వెటర్నరీయన్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎస్ కె.సత్తార్, అసోసియేట్ ప్రెసిడెంట్ గా ఏ.సురేంద్ర చారి,సెక్రటరీగా టీ.మురళి, కోశాధికారిగా పి.నరసింహారావు, ఉపాధ్యక్షులుగా కెఎస్ఎస్. పద్మ, టి.హుస్సేన్, ఎన్.కరుణాకర్ రెడ్డి, బి.ప్రశాంతి, డి.రవి, జాయింట్ సెక్రటరీలుగా సిహెచ్ నిస్సి జాయ్,వి.శరత్, ఎస్.రాజశేఖర్, ఎస్ కె.అబ్దుల్ లతీఫ్, ఈ.నాగేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎం.రాజు, సభ్యులుగా జి.రమణ, పి.ప్రమీల, ఏ.భాస్కరరావును ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘ రాష్ట్ర కోశాధికారి సుదర్శన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు ఎస్ కె.జానీమియా,జిల్లా కార్యదర్శి దున్న శ్యామ్, అసోసియేట్ అధ్యక్షులు ఆకాష్ వర్మ, అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జీతాలు చెల్లించాలని పారిశుధ్య కార్మికుల నిరసన

**రాజాపేట ఏప్రిల్ 18(జనం సాక్షి):**

పెండింగ్ లో ఉన్న తమ జీవితాలు వెంటనే చెల్లించాలని పారిశుధ్య కార్మికులు గ్రామపంచాయతీ ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ ఘటన యాదాద్రి భువనగిరి జిల్లాలో జరిగింది. వివరాల్లోకెళితే మండలంలోని బొందుగుల గ్రామపంచాయతీ కార్మికులకు గత నాలుగు నెలలకు పైగా జీతాలు రావాల్సి ఉందని సెక్రటరీని అడిగితే జీతాలు రాలేదంటూ, ఉన్నప్పుడిస్తానంటూ దాటవేస్తున్నాడన్నారు. గతంలో పై అధికారులకు గుర్తు చేసినప్పటికీ ఫలితం లేదని వాపోయారు.జీతాలు రాక పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడిందన్నారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి టైం కి శాలరీ ఇచ్చేట్లుగా కృషి చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు.

